పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 71 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 12-6-2026 పేజీలు 12 వెల 5/-

# అమెరికాతో డీల్ చేసుకోలేదు..

### తేల్చి చెప్పిన ఇరాన్..

**టెహ్రాన్, జూన్ 12:**



ఇరాన్‌తో డీల్ కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. డీల్‌కు సంబంధించి డాక్యుమెంట్లు ఫైనలైజ్ చేసే ప్రక్రియలో ఉన్నామని గురువారం ఓవల్ ఆఫీస్‌లో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన వెల్లడించారు. మరికొన్ని రోజుల్లో డీల్ ఒప్పందంపై సంతకాలు చేస్తామని, ఒప్పందంపై సంతకాలు కాగానే హోర్ముజ్ జలసంధి తెరుచుకుంటుందని అన్నారు. అయితే, ట్రంప్ చెప్పిన దాంట్లో వాస్తవం లేదని మరోసారి తేలింది. అమెరికాతో ఇరాన్ ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని ఇరాన్‌కు చెందిన సెమీ అధికారిక మీడియా 'ఫార్స్ న్యూస్ ఏజెన్సీ' తెలిపింది. కానీ, ఒప్పందంపై సంతకం చేయడానికి టెహ్రాన్ మొగ్గు చూపే అవకాశం ఉందని పేర్కొంది. హోర్ముజ్ జలసంధిని తెరవడానికి, అమెరికా విధించిన దిగ్బంధనాన్ని తొలగించడానికి రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం చర్చలో దశలో ఉందని తెలిపింది. అయితే, ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా ఆంక్షల తొలగింపుపై ఎలాంటి ఒప్పందానికైనా మరిన్ని చర్చలు అవసరమయ్యే అవకాశం ఉందని 'ఫార్స్ న్యూస్ ఏజెన్సీ' వెల్లడించింది. ఇరాన్ స్వయంగా ప్రకటించే వరకు ఒప్పందంపై ట్రంప్ నుంచి వచ్చే ఏ వార్తనైనా ఆయన గత సందేశాలలాగే పరిగణించాలని స్పష్టం చేసింది. కాగా, ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడులు చేయటంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. గురువారం ఉదయం తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ది ట్రూత్ సోషల్'లో ఓ పోస్టుపెట్టారు. ఆ పోస్టులో..'ఇరాన్ నాయకులు నాకు నేరుగా ఫోన్ చేశారు. ఇరాన్‌పై దాడులను ఆపాలని కోరారు' అని ఆయన వెల్లడించారు. అయితే, ట్రంప్ కామెంట్లను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. 'ట్రంప్, టెహ్రాన్ నాయకుల మధ్య ఎలాంటి సంప్రదింపులు జరగలేదు. ట్రంప్ చెప్పింది పచ్చి అబద్ధం. మేము అమెరికాకు సైన్యంతోనే సమాధానం చెబుతాము' అని స్పష్టం చేసింది.

# మహారాష్ట్రతో చర్చలకు సహకరించండి!

### తెలంగాణకు గోదావరి జలాలు కీలకం
### ఐఐఎంను మంజూరు చేయండి
### ప్రధాని మోదీకి రేవంత్ విజ్ఞప్తులు



**హైదరాబాద్, జూన్ 11**

తెలంగాణ భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత కీలకమని ప్రధాని నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలియజేశారు. రాష్ట్రం సాగు, తాగు నీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా నిర్మించతలపెట్టిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు విషయమై చర్చించేందుకు మహారాష్ట్రతో సమావేశం విషయంలో సహకరించాలని మోదీని కోరారు. తుమ్మిడిహెట్టిపై చర్చిద్దామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?కు సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఫడణవీస్?కు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ.. ఆయన స్పందించలేదని, ఇది తెలంగాణకు అవమానమని.. దీనిని రాష్ట్ర రైతులు సహించరని ఇటీవల ఓ బహిరంగసభలో కూడా రేవంత్ తీవ్రంగా హెచ్చరించారు.

ఈనేపథ్యంలోనే తాజాగా గురువారం నీతిఆయోగ్ భేటీకి హాజరుకావటానికి ఢిల్లీకి వచ్చిన సీఎం ప్రధానితో ప్రత్యేకంగా సమావేశమైన సందర్భంగా.. ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీంతోపాటు రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టుల విషయంలో విజ్ఞప్తులను ప్రధాని మోదీకి అందజేశారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. ఫేజ్-2లో భాగంగా ఏడు కారిడార్లలో రూ.38,595 కోట్ల వ్యయంతో చేపట్టే 122.9 కి.మీ.ల మెట్రో విస్తరణ ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్రానికి సమర్పించామని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ వ్యయంలో 50శాతం వాటా భరించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ మేరకు ఎన్‌హెచ్‌ఏఐకి రూ.626 కోట్లు విడుదల చేశామన్నారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్‌ఎండీఏ మాస్టర్‌ప్లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి, చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-అమరావతి-బందరుపోర్టు ఎక్స్‌ప్రెస్?వేకు అనుమతి ఇవ్వాలని ప్రధాని మోదీని రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టును కలిపే 12 లేన్ల ఎక్స్‌ప్రెస్?వేతో.. సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రస్తావిస్తూ.. భూసేకరణ పూర్తి చేసి ఎయిర్‌పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ధి చేకూరుతుందని, విమానాశ్రయం పనులను వీలైనంత త్వరలో ప్రారంభించాలని కోరారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఉన్నాయని, ఐఐఎంను ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని ప్రధాని మోదీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకెళ్లారు. ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తోనూ సీఎం సమావేశమయ్యారు. మెట్రో ఫేజ్-2 విస్తరణపై చర్చించారు.

# రుతుపవనాల మంద గమనం

### మధ్య, పశ్చిమ, వాయవ్య భారతం ఎదురుచూపులు

**న్యూఢిల్లీ, జూన్ 11**



దక్షిణ, ఈశాన్య భారతంలో ఎక్కువ ప్రాంతాలకు వేగంగా విస్తరించిన అనంతరం రుతుపవనాల పురోగతి మందగించింది. మధ్య, పశ్చిమ, వాయవ్య భారతంలోని అనేక ప్రాంతాలు ఇంకా రుతుపవనాల రాక కోసం ఎదురుచూస్తూనే ఉన్నాయి. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలలో అసాధారణంగా దీర్ఘకాలం అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫానులు ఏర్పడకపోవడమే దీనికి కారణమని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ తెలిపింది. 2025 చివరిలో దిత్వా తుఫాను ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు గుర్తించేస్థాయిలో తుఫాను వ్యవస్థ ఏమీ ఏర్పడలేదని పేర్కొంది. రుతుపవనాల పురోగతికి ఈ వ్యవస్థలు డ్రైవర్లవలే పనిచేస్తాయని, తేమ గాలులను భూమిపైకి నెట్టడంలో దోహదం చేస్తాయని, తద్వారా భారత భూభాగంపై రుతుపవనాల విస్తరణ వేగాన్ని పెంచుతాయని వివరించింది.

# విద్యాశాఖలో 2 వేల కోట్ల కుంభకోణం

### కాంట్రాక్టులు, కమీషన్ల కోసమే.. బడుల ప్రారంభం వాయిదా
### 100 కోట్ల కమిషన్‌తో విమానం కొన్న ఓ బ్రోకర్: హరీశ్



**హైదరాబాద్, జూన్ 11**

గుజరాత్ కాంట్రాక్టర్ల పేరుతో విద్యాశాఖలో రూ.2000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. కాంట్రాక్టులు, కమీషన్ల కోసమే పాఠశాలల పునఃప్రారంభం వాయిదా వేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్స్ కుట్టే బాధ్యత చేనేత కార్మికులకు, షూ, బెల్టుల తయారీ దళిత కుటుంబాలు బతకాలని లిడ్ క్యాప్‌కు ఇచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం వాటిని సెంట్రలైజ్ చేసి.. గుజరాత్ కాంట్రాక్టర్‌కు అప్పగించారని మండిపడ్డారు. ఆ గుజరాత్ కాంట్రాక్టర్ నుంచి ఇంతవరకు బట్టలు రాలేదని, 7 లక్షల మంది గురుకుల విద్యార్థులకు ఇవ్వాల్సిన బ్యాగులు, డ్రెస్సులు, బెల్టులు, పుస్తకాలు ఏవీ అందలేదన్నారు. అప్పులు తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం దళారులను పెట్టుకుందని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన వందకోట్ల కమిషన్‌తో ముంబైకి చెందిన ఓ బ్రోకర్ విమానం కొనుగోలు చేశారని తెలిపారు. రైతులకు, విద్యార్థులకు నిధులు లేవంటున్న ప్రభుత్వం.. సీఎం వసతి గృహానికి 100 కోట్లు.. హెలికాప్టర్‌లో షికార్లకు నెలకు 5 కోట్లు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వెనుక సీఎం రేవంత్ అత్యంత సన్నిహితుడి వెన్నుపోటు కుట్ర ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఆశించిన రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైనవ్యక్తే ఈ వెన్ను పోటుకు పాల్పడినట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. సీఎం విలాసాల కోసం క్యాంపు కార్యాలయాలు కడుతుంటే.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో తన సొంతానికి మూడో క్యాంపు కార్యాలయం నిర్మిస్తున్నారని తెలిపారు. భూముల విలువలు అడ్డగోలుగా పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు చెప్పారు. ఈ ప్రభుత్వ విధానాలతో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలైందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు వివాదాలు లేని భూములు ఇవ్వాలని కోరారు. కేసులు నడుస్తున్న ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఇస్తామనడం వంచించడమే అని అన్నారు.

# ఏకపక్షంగా తిరస్కరించారు

### ప్రజాప్రాతినిధ్య చట్టానికి విరుద్ధంగా రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ

**న్యూఢిల్లీ, జూన్ 11**



మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో తన నామినేషన్‌ను తిరస్కరించటంపై కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన మీద నమోదైన కేసు గురించి వెల్లడించలేదన్న కారణంతో రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరించిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. నామినేషన్ తిరస్కరణ అన్యాయమని, ఇది ముమ్మాటికీ ప్రజాప్రాతినిధ్య చట్టానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. మీనాక్షి పిటిషన్‌పై అత్యవసరవిచారణ జరపాలని గురువారం జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌ల ధర్మాసనం ఎదుట సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మౌఖికంగా అభ్యర్థించారు. నామినేషన్ల ఉపసంహరణకు గురువారమే చివరి రోజు కావడంతో అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. ఫలితాల ప్రకటనను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సింఘ్వీ విన్నవించారు. ఒక క్రిమినల్ కేసు వివరాలను దాచారనే కారణంతో రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారని ఆయన కోర్టుకు తెలిపారు.

# ఆర్ఎస్ఎస్, బీజేపీలను ఎదుర్కొనేది మేమే: రాహుల్

### సిద్ధాంతపరంగా విచ్ఛిన్నం కాకుండా నిలబడింది కాంగ్రెస్ ఒక్కటే
### కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ: రాహుల్
### తృణమూల్ విలీనం వార్తలు అవాస్తవం: కేసీ వేణుగోపాల్

**న్యూఢిల్లీ, జూన్ 11**




దేశంలో సిద్ధాంతపరంగా విచ్ఛిన్నం కాకుండా నిలబడింది కాంగ్రెస్ మాత్రమేనని, ఆర్ఎ?సఎ?స-బీజేపీలను దీటుగా ఎదుర్కొనగలిగేది తమ పార్టీయేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ సైద్ధాంతిక పటిష్ఠతతో వచ్చే రెండేళ్లలో పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని చెప్పారు. టీఎంసీలో రాజకీయ సంక్షోభం, ఎంపీలు, ఎమ్మెల్యేల్లో చాలా మంది వేరుకుంపటి పెట్టుకోవడం నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గురువారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌చార్జులు, సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో రాహుల్ మాట్లాడారు. దేశ ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని.. దానికి అంతర్జాతీయ పరిణామాల కంటే కేంద్ర ప్రభుత్వ విధానాలే ముఖ్య కారణమని ఆరోపించారు. ఈ అంశంపై ప్రధాని స్పందించేలా లోక్‌సభలో ఒత్తిడి తీసుకురావాలన్నారు. కాగా, లోక్‌సభలో డీలిమిటే షన్ బిల్లు వీగిపోవడంతో బీజేపీ అహం దెబ్బతిన్నదని, అందుకే అన్ని పార్టీల నుంచి ఎంపీలను చీల్చే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. మోదీ పాలనపై జాతీయ స్థాయిలో ఉద్యమం చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. జూన్ నెలాఖరు నుంచి రెండు, మూడు నెలల పాటు ఈ పోరాటం కొనసాగించాలని పార్టీ నేతలకు సూచించింది. జాతీయ, రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి వరకు ఆందోళనలు, నిరసనలు చేపట్టాలని నిర్ణయించింది. భేటీ అనంతరం పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ వివరాలు వెల్లడించారు. ఇక కాంగట?ర్‌లో మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ విలీనం అవుతుందన్న వార్తల్లో వాస్తవం లేదని ఆయన చెప్పారు.

# హైదరాబాద్, సికింద్రాబాద్ 3 ముక్కలు!

**న్యూఢిల్లీ, జూన్ 11**



నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మహిళా బిల్లుతో ముడిపెట్టి గతంలో దెబ్బతిన్న కేంద్ర ప్రభుత్వం.. మళ్లీ ఆ దిశగా వేగంగాఅడుగులు వేస్తోంది. అందుకు కార్యరంగాన్ని సిద్ధం చేసే క్రమంలో భాగంగా డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రధాని ఆర్థిక సలహా మండలి (ఈఏసీ-పీఎం) కీలక ప్రతిపాదనలతో వర్కింగ్ పేపర్‌ను సమర్పించింది. దేశంలో లోక్‌సభ నియోజకవర్గాలను ప్రస్తుతం ఉన్న 543 నుంచి 824కు పెంచాలని సూచిస్తూనే.. ఎన్ని నియోజకవర్గాలను విభజించాలి? ఎన్ని భాగాలుగా విభజించాలి? అందుకు కేవలం జనాభాను మాత్రమే కాకుండా ఏయే అంశాలను ప్రాతిపదికగా తీసుకోవాలనే వివరాలను 'డీలిమిటేషన్ వర్కింగ్ పేపర్ 2026' పేరిట రూపొందించిన 78 పేజీల నివేదికలో పొందుపరచింది. పునర్విభజనకు దేశవ్యాప్తంగా ఒకే విధానాన్ని పాటించాల్సిన పని లేదని.. అన్ని నియోజకవర్గాలనూ విభజించక్కర్లేదని, మొత్తం 170 నియోజకవర్గాలను విభజిస్తే సరిపోతుందని అందులో సూచించింది. ఆ 170 స్థానాల్లోనూ.. 59 నియోజకవర్గాలను రెండు ముక్కలుగా, 111 నియోజకవర్గాలను 3 ముక్కలుగా చేయాలని అభిప్రాయపడింది. 2009 నుంచి 2024 వరకు జరిగిన లోక్ సభ ఎన్నికల డాటా బేస్ ఆధారంగా.. నియోజకవర్గాల పునర్విభజనకు జనాభాతో పాటుగా అధిక పట్టణీకరణ, ఎస్సీ జనాభా, ఎస్టీ జనాభా, భాషాపరమైన పోలరైజేషన్ (అంటే ఒకే భాష మాట్లాడేవారి సమూహం ఒకేచోట ఎక్కువగా ఉండడం), భాషాపరమైన వైవిధ్యం (ఒకే చోట వివిధ భాషలకు చెందిన సమూహాలు ఉండడం).. అనే మరో ఐదు అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సలహామండలి సూచించింది. ఈ ప్రాతిపదికలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మూడు భాగాలుగా చేయాలని ఈఏసీ-పీఎం సూచించిన నియో.జకవర్గాల్లో.. తెలంగాణలోని హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు.. ఏపీలోని విశాఖ, కడప, రాజంపేట, నంద్యాల ఉండడం గమనార్హం. ఉదాహరణకు.. హైదరాబాద్‌లో తెలుగు, ఉర్దూ భాషలు మాట్లాడేవారి సంఖ్య ఎక్కువ. అంటే భాషాపరమైన పోలరైజేషన్ ఉన్నట్టు. ఇలా భాషాపరమైన పోలరైజేషన్ ఉన్నచోట్ల ఓటింగ్ శాతం 11 నుంచి 13 శాతం ఎక్కువగా పడుతున్నట్టు కూడా గత ఎన్నికల గణాంకాల ఆధారంగా ఈఏసీ-పీఎం గుర్తించింది. కాగా.. నియోజకవర్గాల సంఖ్యను 800కు పైగా పెంచేందుకు ప్రాతిపదికను నిర్ణయించేందుకు తాము శాస్త్రీయంగా ప్రయత్నించామని చెప్పేందుకే కేంద్రం ఈ అధ్యయనం చేయించినట్లు.. వచ్చేపార్లమెంటు సమావేశాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది.

# జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**బాల కార్మికం కాదు - బాల్యాన్ని హత్య చేయడం**

**బాలకార్మిక వ్యవస్థను రూపు మాపాలి - అనురాధ రావు బాలల హక్కుల సంఘం**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 11:**
పాలు కావలని అడిగే చేతులు - పనిముట్లను,ఇటుకలను మోస్తున్నాయి, ఇది బాల కార్మికం కాదు - బాల్యాన్ని హత్య చేయడం. International labour Organization 2003 లో బాలకార్మిక వ్యవస్థను రూపు మాపడానికీ, దీని గురించి అవగాహనకల్పించడం, కావల్సిన చర్యలు తీసుకోవడానికి ఈ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని ప్రారంభించింది. 138 మిలియన్ పిల్లలు అంటే 13.8 కోట్ల చిన్నారులు బాల కార్మికులుగా మగ్గుతున్నారు. దీంట్లో 54 మిలియన్ / 5.4 కోట్ల మంది చిన్నారులు హానికరమైన పనుల్లో బలైతున్నారు. ఒక చిన్నారి రాత్రి 12 గంటల వరకు పని చేసి, ఉదయం పుస్తకాల సంచితో స్కూల్ కు వెళ్ళితే, ఆ బ్యాగు బరువు పుస్తకాలది కాదు, తన బాల్యానిది. చాలా వరకు చిన్న పిల్లలు పాలకోసం లేస్తారు కాని, ఈ చిన్నారులు పనికోసం లేస్తున్నారు. వీరిచేతుల్లో పుస్తకాలకు బదులుగా సుత్తి, పార, ఇటుకలు మోస్తూ, హోటల్స్లో టీ కప్పులు కడుగుతూ, ప్లేట్లు తీస్తు కనిపిస్తారు, ఇండ్లల్లో పనులు చేస్తూ ఉంటారు. కారణం పేదరికం, అనాధలుగా మరడం, ప్రజల్లో అవగాహన లేకపోవడం, ట్రాఫికింగ్ కు గురి కావడం. ప్రజల్లో అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి, ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందడం లేదు. అధికారుల నిర్లక్ష్యం స్పష్టం గా కనబడుతోంది. మన దేశంలో ప్రతి ఆరునెలలకు ఒక రిస్క్యూ ఆపరేషన్ జరుగుతుంది, జులై నెలలో ఆపరేషన్ ముస్కాన్, జనవరిలో ఆపరేషన్ స్మైల్. దీంట్లో తప్పిపోయిన చిన్నారులను, బాలకార్మికులను రెస్క్యూ చేసి వారి వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారు. కాని సంవత్సరాలు మారుతున్నాయి, బాలకార్మిక వ్యవస్థలో మార్పు లేదు. ఆపరేషన్ ముస్కాన్లో దొరుకుతున్నారు, ఆపరేషన్ స్మైల్లో దొరుకుతున్నారు. అదిఒక మొక్కుబడి కార్యక్రమం అని అనుకోవచ్చు. కారణం ప్రతి సంవత్సరం సంఖ్య పెరుగుంతుంది. మన దేశంలో ఐదు రాష్ట్రాల్లో ఎక్కువ బాలకార్మికులు ఉన్నారు, వారు ఇతర రాష్ట్రాలకు కూడా ముఠాలు తీసుకుని వెళుతాయి. బీహార్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్ మరియు మహారాష్ట్ర. ప్రతి చిన్నారి స్కులుకు వెళ్లాలి, బాల కార్మిక వ్యవస్థ నుండి విముక్తి కల్పించాలి. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యాజమాన్యాన్ని, వారి ఫ్యాక్టరీలను/ సంస్థలను ఇటుక బట్టీలు, నిర్మాణ సంస్థలు, హోటల్స్, గాజుల ఫ్యాక్టరీలు, ముఖ్యంగా బాణసంచా తయారు చేసే ఫ్యాక్టరీలు ఏవైనా సరే సీజ్ చేసి కఠినంగా శిక్షలు, భారి జరిమాన విధించాలి. ప్రతిఒక్కరు తమ బాధ్యతగా ప్రతిజ్ఞ చేయాలి ,నా చుట్టూ ఉన్న పిల్లలను పని చేయకుండా స్కూల్ కు పంపుతాను అనే ప్రతిజ్ఞ చేద్దాం. ఆటపాటలతో వారి బాల్యాన్ని కాపాడటానికి మన వంతు కృషి చేద్దాం. బాల్యాన్ని చిదిమి వేయకుండా బడికి వెళ్లే విధంగా చుద్దాం - వారికి చేయుత నిద్దాం.

# పారదర్శక దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 11**
వేములవాడ సబ్-డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .....జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహాలు తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించి, నిందితుల అరెస్టులో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని స్పష్టం చేశారు .పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని, విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరి ంచాలని, ప్రతి సీఐ , ఎస్.ఐ తమ పరిధిలో స్థానిక ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్,రమాకాంత్, రమేష్, రామ్మోహన్, ప్రేమనందం, మోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు



# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ బీజేపీకుట్రలో భాగమే

**ఖమ్మం జిల్లాకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకురి నాగరాజు**



**నేలకొండపల్లి జూన్ 11 మీడియా టుడే**
భారతదేశంలోబిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ర్వినియోగానికి పాల్పడు తుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చులకూరి నాగరాజు ఆరోపి ంచారు. తీవ్రంగా గురువారంనేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోనాగరాజుమాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు .తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీఇన్చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభనామినేషన్ తిరస్కరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి పన్నిన కుట్రలో భాగమేఈ తిరస్కరణ అని ఆయన పేర్కొన్నారు. మీనాక్షి నటరాజన్ లాంటి నాయకులు రాజ్యసభలో ఉంటే బిజెపి కుట్రలు సాగవనే ఆమే నామినేష ను తిరస్కరించారని ఆయనఆరోపించారు .నామినేషన్ను తిరస్కరించే అధికారం రిటర్నింగ్ అధికారికి ఉందా అని ఆయన ప్రశ్నించారు. రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించడమే అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ ఒత్తిడితోనే ఎన్నికల సంఘం మీనాక్షి నటరాజన్ నామినేషన్ను తిరస్కరించిందన్నారు. భారతదేశంలో బిజెపి ప్రతిపక్షంలో ఉన్న పార్టీ వాళ్లను బెదిరించి భయపెట్టి వారి పార్టీలోకి లాక్కుంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా భారతదేశంలో ఈవీఎం మిషన్లో తో కాకుండా బ్యాలెట్ పత్రం ద్వారా ఎన్నికలు ఎప్పుడు జరిగినా దేశంలో భారతీయ జనతా పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోతుందని నాగరాజు చెప్పారు. భారతదేశంలో ఉన్న ప్రతిపక్షాలన్నీ ముక్తకంఠంతో బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరపాలని డిమాండ్ చేసినా. బిజెపి మాత్రం ఎన్నికల సంఘంతో కుమ్మక్కై ఏవీఎంల ద్వారానేఎన్నికలునిర్వహిస్తుందని ఆయన తీవ్రంగాఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండు జానయ్య నెలకొండపల్లి మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పొట్ట పంజర రవి పాలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గట్టికొండ విజయ్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఖిల్లాకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 11**
గురువారం మెదక్ కిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు.. ప్రజాపాలనప్రగతిప్రణాళికకార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు..మెదక్ ఖిల్లపైన ఉన్న గజశాల, దర్వాజాలు,జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు.. మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు..అందులో భాగంగా ఈరోజు ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను, ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు, తదితర శాసనాలు, వివిధ అంశాలతో మెదక్ ఖిల్లపై మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు... మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాబోవు రోజుల్లో ఖిల్లా పై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడారు. మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు..


# మానవత్వం పరిమళించే - CPR చేసి మహిళ ప్రాణాలు కాపాడిన "క్రైమ్ రిపోర్టర్"

**మానవత్వం,సహాయం అందించడం లో ఎప్పుడు ముందుడే**

**"క్రైమ్ రిపోర్టర్" విజయ్ కుమార్ - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వార్త**







**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 11:**
మౌలాలి రైల్వే స్టేషన్లో జనవరి 5,2026 న జరిగింది ఈ సంఘటన. ఖమ్మం నుంచి హైదరాబాద్ కు వస్తున్న మహిళ మౌలాలి లో స్టేషన్ కు చేరుకున్న తరువాత ట్రైన్లో నుండి దిగుతూ కాలు జారీ ట్రైన్ కింద పడిపోయింది. అందరు చూస్తున్నారు కానీ ఆపదలో ఉన్న ఆ మహిళ వద్దకు వెళ్లి సహాయం చేద్దాం అనే వారు కరువయ్యారు. ఇదే ట్రైన్ లో ఖమ్మం నుంచి వస్తున్న సురేష్ ఈ సంఘటన చూసి తన మిత్రుడు అయిన క్రైమ్ రిపోర్టర్ విజయ్ కుమార్ కు ఫోన్ చేయగా "యాదృచ్ఛికం" గా మౌలాలి పరిసర ప్రాంతంలో ఉన్న విజయ్ కుమార్ వెంటనే మౌలాలి రైల్వేస్టేషన్ కు వెళ్లి ట్రైన్ కింద పడిపోయిన మహిళను పైకి లాగి మహిళకు జూ=(కార్డియోపల్మో నరీరిససిటేషన్Cardiopulmonary Resusc itation) చేసి ఆ మహిళను అంబులెన్సు లో తీసుకెళ్లి ప్రాణం కాపాడిన రామంతాపూర్ కి చెందిన హైదరాబాద్ క్రైమ్ రిపోర్టర్ విజయ్ కుమార్. ఎవరైనా గుండెపోటుతో పడిపోయినా లేదా శ్వాస ఆడక స్పృహ కోల్పోయినా, వెంటనే సీపీఆర్ చేయడం వల్ల మెదడుకు, ఇతర అవయవాలకు ఆక్సిజన్ సరఫరా కొనసాగుతుంది. ఇది వారి ప్రాణాలను కాపాడే అవకాశం. ప్రతి ఒక్కరు జూ= శిక్షణ (ంతీఘఱఅఱఅస్త్ర), ప్రథమ చికిత్స (ఫీఱతీర్-ఋఱఎ) గురించి అవగాహన చేసుకుంటే ఇలాంటి సమయంలో ప్రాణాలను కాపాడవచ్చు. ఈ సమాజంలో ఎవరికి ఏమైతే నాకు ఏంటి అనుకునే ఈ వ్యవస్థలో మహిళను కాపాడిన సీనియర్ క్రైమ్ రిపోర్టర్ కి అభినందనలు.

# ఇంటర్ ఫలితాలలో ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 11 :**
ఇల్లంతకుంట మండల రహీంఖాన్ పేట్ ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు గురువారం రోజు విడుదలైన అడ్వాన్స్ సప్లిమెంటరీ మరియు ఇంప్రూమెంట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 89% మరియు ద్వితీయ సంవత్సరంలో 98% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ గంగాధర్ తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవిలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ ఘనత సాధించేలా కృషి చేసిన కాలేజీ లెక్చరర్ లకు అభినందనలు తెలిపారు

# సీతానగరం గ్రామానికి సాగునీరు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి వినతి



**మునగాల :-జూన్ 11(మీడియా టుడే )**
సూర్యాపేట జిల్లా, కోదాడ నియోజకవర్గం, మునగాల మండలం, సీతానగరం గ్రామంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పరిధిలో ఉన్న సాగునీటి కాలువకు తగినంత నీరు అందకపోవడంతో సుమారు 100 ఎకరాల వ్యవసాయ భూమి సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ కాలువపై ఆధారపడి ఉన్న రైతులు ప్రస్తుతం పంటల సాగులో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. కాలువలో నీటి ప్రవాహం లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు వెంటనే స్పందించి, సీతానగరం గ్రామ సాగునీటి కాలువకు నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు గోగుల లక్ష్మణ్, చీూఖ× -- బ్లాక్ కాంగ్రెస్ మునగాల మండల అధ్యక్షులు, మంత్రి గారికి వినతిపత్రం సమర్పిస్తూ రైతుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా నిత్విక్ గగన్ శౌర్య (నిక్కి)పుట్టినరోజు వేడుకలు



**నేలకొండపల్లి జూన్11 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లి మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో కోనాయిగూడెం పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ఢ మానసల కుమారుడు నిత్విక్ గగన్ శౌర్య (నిక్కి). మొదటి పుట్టినరోజు వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురంసి.ఎస్.ఐ చర్చి అయ్యగారు బేతు రమేష్ ఢ ప్రియాంక లు ప్రార్థన చేసి చిన్నారి నిక్కిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నేలకొండపల్లి మండలం మాల మహానాడు మాజీ అధ్యక్షుడు వైరం సుందర్ రావుఢసుధా దంపతులు .చిలకబత్తినవిశ్వనాథంఢనీలమ్మ దంపతులు. సీనియర్ జర్నలిస్ట్ బైరం ప్రసాదరావు ఢ జ్యోతి దంపతులు.లు చిన్నారిని అక్షంతలు వేసి ఆశీర్వదించి.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ.గృహ నిర్మాణ. సమాచార. శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శీనన్న యూత్ జిల్లా నాయకుడు. దుంపల రవికుమార్ ఢ శ్రీదేవి. పొంగులేటి ఖమ్మం జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షుడు తెలగమల శ్రీనివాసరావు.ఢ మేరీ. హైకోర్టు అడ్వకేట్ కందుల బాలకృష్ణ.ఢ రజిని. వెటర్నరీ డాక్టర్ కర్లపూడి క్రాంతి కుమార్.ఢ ప్రభుత్వ కళాశాలలెక్చరర్ దివ్య స్పందన. కాంతారావుఢ పద్మ. పోలీస్ కానిస్టేబుల్ డేవిడ్ ఢ మౌనిక. శైలజ. జయమ్మ. కవిత. తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

**జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మకు**

**టీడబ్ల్యూజేఎఫ్ (ఐౌజీఖీ) జిల్లా కమిటీ వినతి**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 11)**
జిల్లాలోని అన్ని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరాలలో ఉచిత విద్యను అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(ఐౌజీఖీ) ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం నందు విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మను వినతి పత్రం అందజేశారు ఈ విషయంపై ఆమె సానుకూలంగా స్పందించారుజిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్యను అందించేందుకు కృషి చేయాలని వారు విద్యాశాఖ అధికారినీ కోరారు జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రాయితీలు అమలు చేయాలని కోరారు. రాబోయే 2026-27 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అమలయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు, కార్యదర్శి నాగరాజు, మొహెద్. ముకుందరావు, మహేష్,కృష్ణ ,బలరాం ,పరమేశ్వరనాయుడు,విజయ్,సుదర్శన్ గౌడ్, వీరన్న,తీర్థ చారి, దేవరాజ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేనా పార్టీ జెండా పండుగ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 11**



జెండా పండుగ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రామాయణపేట మున్సిపాలిటిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మెదక్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బట్టి అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. టీఆర్ఎస్ పార్టీ యొక్క అభిమాన గణంతో భారీ సంఖ్యలో బైక్, ఆటో ర్యాలీతో ఈ యొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ స్టేట్ లీడర్ కల్వకుంట్ల కోటేశ్వర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ చంద్రశేఖర్ , నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బట్టి అజయ్ , మెదక్ టౌన్ ఇంచార్జ్ కేవల్ నందకిషోర్, అలాగే టీఆర్ఎస్ స్టూడెంట్ వింగ్ అధ్యక్షెంట్ జునైద్ , కృష్ణ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఎయిర్ ఫోర్స్‌లో ఎయిర్‌మెన్‌గా ఎంపికైన పోలీస్ దిలీప్‌కు జిల్లా ఎస్పీ అభినందనలు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 11**




అక్కన్నపేట్ గ్రామానికి చెందిన పోలీస్ దిలీప్ అగ్నివీర్ పథకం ద్వారా భారత వైమానిక దళం (ఎయిర్ ఫోర్స్)లో ఎయిర్‌మెన్‌గా ఎంపికైన సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఎయిర్‌మెన్ ఎంపికలో 7వ ర్యాంకు సాధించిన దిలీప్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో భారత వైమానిక దళంలో డిపార్ట్‌మెంటల్ పరీక్షలు రాసి మరింత ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. యువతలో చాలామంది వ్యసనాలకు అలవాటుపడి తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని, అలాంటి వారికి దిలీప్ ఆదర్శంగా నిలుస్తాడని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని దిలీప్ నిరూపించాడన్నారు. దిలీప్ సాధించిన విజయం అక్కన్నపేట్ గ్రామంతో పాటు మెదక్ జిల్లాకు గర్వకారణమని, మరెందరో యువతకు స్ఫూర్తినిచ్చేలా ఉందని ఎస్పీ తెలిపారు. దిలీప్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేద ప్రజలకువరంలాంటిది సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిఏ దయాకర్ రెడ్డి**



**నేలకొండపల్లి జూన్ 11 మీడియా టుడే ప్రతినిధి**
అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి వైద్య ఖర్చుల నిమిత్తం పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పేద ప్రజలకు వరం లాంటిదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఏ దయాకర్ రెడ్డి చెప్పారు. గురువారం నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనసిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 27 మంది లబ్ధిదారులకు దాదాపు రూ.9.07 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్.వెన్నపూసల సీతారాములు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, పార్టీ నాయకులు నెల్లూరు భద్రయ్య,కుక్కలహనుమంతరావు, మామిడివెంకన్న,పసుపులేటి శ్రీలత, మైసా శంకర్, జెర్రిపోతుల సత్యనారాయణ,గుడిబోయిన వెంకటేశ్వర్లు, చెరుకు రంగయ్య, చెరుకూరి వీరభద్రం,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు మెంబర్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హాలియా క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ



**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే**
హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మిర్యాలగూడ రోడ్డులో హాలియా క్లబ్ మేడారం బ్యాచ్ ఆధ్వర్యంలో ఊరే శ్రీకాంత్ సాయి లక్ష్మి కిరాణం సహకారంతో 400 మంది బాటసారిలకు అల్పాహార వితరణ పంపిణీ చేయడం జరిగింది. మృగశిర కార్తె సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో హాలియా క్లబ్ అధ్యక్షులు పొత్తు ముట్టు వెంకటేశ్ గుప్తా మాట్లాడుతూ సేవే మా లక్ష్యం అన్న నినాదంతో సంపాదించిన రూపాలలో వన్ పర్సెంట్ సేవ కు ఖర్చు చేయాలని ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్క దాతలకు సభ్యులకి మా యొక్క కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముందు ముందు అందరి సహాయ సహకారంతో మరెన్నో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన దాత ఊరే శ్రీకాంత్ కు, శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బచ్చు సతీష్, కుక్క డప్పు సంతోష్, హాకీ నాగరాజ్ పోలిశెట్టి మహేష్, తేలపోలు ఉదయ్,ఊరే వినోద్, సముద్రాల అరవింద్, బచ్చు వెంకన్న, సైదయ్య,రవీందర్,మొగులయ్య బన్నీ, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పోలా సైదులు, పట్టణ అధ్యక్షులు మంచు కొండ ప్రభాకర్, తేలప్రోలు శేఖర్, మంచి కొండ వెంకటేశ్వర్లు,ది కిరాణం జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిప్రోలు శ్రీనివాస్, కొండూరు వెంకటేశ్వర్లు,చిట్టిప్రోలు రంజిత్, కట్ట మనోహర్, కుంచకూరి ప్రభాకర్, మంచుకొండ శీను, పొట్టు పొత్తు అంజయ్య, మిర్యాల గోపి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం గుట్టలు వద్దు

**పట్టణంలోనే కోర్టు కావాలి -జిల్లా కలెక్టర్‌కు బీజేపీ వినతి పత్రం అందజేత**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియాటుడే ప్రతినిధి (జూన్ 11)**
గద్వాల జిల్లా కోర్టు సముదాయాన్ని అనంతపురం గుట్టల వద్ద నిర్మించకుండా, ప్రజలకు అందుబాటులో ఉండే గద్వాల పట్టణ సమీపంలో ఏర్పాటు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడు రామాంజనేయులు పార్టీ సీనియర్ నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి, బండల వెంకట్రాములు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతు జిల్లా కోర్టు ప్రజలకు సులభంగా చేరుకునే ప్రాంతంలో ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రస్తుతం ప్రతిపాదిత అనంతపురం గుట్టల ప్రాంతం పట్టణానికి సుమారు 9 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో పాటు భూ సమీకరణ,గుట్టల తొలగింపు, లెవెలింగ్ పనుల కోసం అదనంగా రూ 19 కోట్ల భారీ ప్రజాధనం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారుఈ నేపథ్యంలో జిల్లా కోర్టు నిర్మాణానికి ఆర్‌డీవో కార్యాలయం పరిసర ప్రాంతం లేదా కేఎల్ఐ అతిథి గృహం (గెస్ట్ హౌస్) సమీపంలోని ప్రభుత్వ స్థలం వంటి ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని బీజేపీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు .ప్రజలకు సులభ రాకపో కలు, ప్రభుత్వ కార్యాలయాలకు సమీ పం, మరి ముఖ్యంగా భద్రత పరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోర్టు సమ దాయ నిర్మాణానికి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. జిల్లా కోర్టు సముదాయం నిర్మాణాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే అది ప్రజా ప్రయోజనాలు, అందుబాటు, రక్షణ వంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని గద్వాల పట్టణ సమీపంలోనే ఏర్పాటు చేయాలన్నదే భారతీయ జనతా పార్టీ డిమాండ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**క్రైమ్ రివ్యూ సమావేశంలో మెదక్ ఎస్పీ ఆదేశాలు - జజుచీూ డేటా నవీకరణలో నిర్లక్ష్యానికి తావులేదు**

**సైబర్ మోసాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి**

**డయల్-100 ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి - మెదక్ జిల్లా ఎస్పీ**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 11**
మెదక్ జిల్లాలో నమోదవుతున్న వివిధ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో ఆయన జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలు, వాటి దర్యాప్తు పురోగతి, మిస్సింగ్ కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ అమలు చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిస్సింగ్ కేసుల దర్యాప్తును అత్యంత ప్రాధాన్యంతో చేపట్టి, అదృశ్యమైన వారి ఆచూకీ త్వరితగతిన గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ/ఎస్టీ కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యానికి తావు లేకుండా చట్టపరమైన గడువుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించాలని పేర్కొన్నారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (జజుచీూ) డేటాను తప్పనిసరిగా నవీకరించాలని, మాన్యువల్ రికార్డులు మరియు సీసీటీఎన్ఎస్ నమోదుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సకాలంలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రానున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసి ఎక్కువ సంఖ్యలో కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల కోర్టులపై భారం తగ్గడంతో పాటు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని తెలిపారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా ఎన్‌సీఆర్‌పీ (చీజ్రూ) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఫేక్ నెంబర్ ప్లేట్లపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయల్-100కు వచ్చే ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో సహాయం అందేలా ప్రతి కాల్‌ను అత్యంత ప్రాధాన్యంతో పరిగణించాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారుఈ సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి, సందీప్ రెడ్డి, రంగా కృష్ణ, సైదా, మహేష్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశోధనలో శ్రేష్ఠతకు గీతం ప్రాధాన్యం

**మెంటరింగ్ ద్వారా పెంపొందించే**

**వ్యూహాత్మక కార్యక్రమానికి శ్రీకారం**

GITAM
DEEMED TO BE UNIVERSITY

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 11 :**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, తన ప్రాంగణాలన్నింటిలో పరిశోధన సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, విద్యాపరమైన శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందించడానికి ఉద్దేశించిన 'మెంటరింగ్ ద్వారా గీతం పరిశోధనలో శ్రేష్ఠత' అనే వ్యూహాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిపుణుల మార్గదర్శకత్వం, విజ్ఞానాన్ని పంచుకునే సమావేశాల ద్వారా పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు వ్యూహాత్మక కార్యక్రమాల డైరెక్టర్ డాక్టర్ మంజుల రావు గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, గీతంలోని ఓరల్ పాథాలజీ, మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ హైందవి బల్లా 'వైద్య సాంకేతికత, బహుళ విభాగాల ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణ'అనే అంశంపై జూన్ 18న సాయంత్రం 6.00 గంటలకు ప్రారంభ ఆన్ లైన్ ఉపన్యాసం ఇస్తారని, దీనిని డాక్టర్ ధ్రుబ చౌదరి సమన్వయం చేస్తారని వెల్లడించారు. ఈ ఉపన్యాసం, వైద్యం, దంతవైద్యం, బయోమెడికల్ ఇంజనీరింగ్, కృత్రిమ మేధస్సు, డిజిటల్ హెల్త్ టెక్నాలజీల కలయికను

## బదిలీపై వెళ్తున్న అధికారులు జిల్లా కలెక్టర్ కు మొక్కను అందజేత



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 11**
జిల్లాలో పలు హోదాలలో పనిచేసి బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్లిన జిల్లా రవాణ శాఖ అధికారి మహమ్మద్ సంధాని, క్వాలిటీ కంట్రోల్ ఈఈగా వెళ్లిన భూపాలపల్లి డివిజన్ ఈఈ బసవ ప్రసాద్,పరకాల ఉద్యాన అధికారిగా నియమితులైన జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ గురువారంఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ తమ బాధ్యతల్లో ఉత్తమ సేవలుఅందించాలనిఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 11**

గురువారం శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి గ్రామంలో పోతరాజుల బాలేష్ అనే రైతు తన నాలుగున్నర ఎకరాల పొలంలో సాగు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పంటలను ,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు సాగు చేస్తున్న పంటలను జిల్లా కలెక్టర్ నేడు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వరి, కూరగాయలు, పండ్ల తోటలు మరియు ఇతర పంటలను పరిశీలించి రైతుతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందించడంలో సేంద్రియ వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రైతులు తయారు చేస్తున్న జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్, సేంద్రియ కషాయాలు తదితర సహజ ఎరువులు తయారీ విధానాలను కలెక్టర్ పరిశీలించారు. పంటల ఎదుగుదల, దిగుబడి పరిస్థితులు, సాగు ఖర్చులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులు మరింత ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తూ సేంద్రియ సాగును విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోలు), రైతు వేదికల ద్వారా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఆదర్శ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధి చేసి ఇతర రైతులకు ప్రేరణ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణ (సర్టిఫికేషన్), బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించి సేంద్రియ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సేంద్రియ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌజన్య మరియు రైతులు పాల్గొన్నారు.

# లక్షల విలువైన ఫర్నిచర్ చెత్తకుప్పల మారిన వైనం

**ప్రభుత్వ ఫర్నిచర్ పై అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం!**

**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలోనే విలువైన సామగ్రి అస్తవ్యస్తంగా పడివేత పై పట్టని అధికారులు**

**జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఆవరణలోనే ఇలాంటి దుస్థితి పై పట్టని అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తున్న వైనం**

**లికుర్చీలు, సైకిళ్లు, అల్మారాలు, ఫర్నిచర్ వర్షానికి, ఎండకు బలి ప్రజాధనంతో**

**కొనుగోలు చేసిన వస్తువులపై పర్యవేక్షణ లేని అధికారి, సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం"**

**లిలిమరమ్మతులతో ఉపయోగపడే సామగ్రి కూడా నిర్లక్ష్యానికి గురి - ప్రభుత్వ ఆస్తుల సంరక్షణలో బాధ్యుల వైఫల్యమా..?**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 11:**

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి నిర్లక్ష్యంతో కార్యాలయంలో ప్రభుత్వ శాఖలకు చెందిన లక్షల రూపాయల విలువైన ఫర్నిచర్, కుర్చీలు, సైకిళ్లు, అల్మారాలు, టేబుళ్లు, ఇతర కార్యాలయ సామగ్రి సరైన సంరక్షణ లేకుండా చెత్తకుప్పలా పడివుండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ప్రజల పన్నుల రూపంలో వచ్చిన నిధులతో కొనుగోలు చేసిన వస్తువులు వినియోగంలో లేకపోయినా, కనీస భద్రతా చర్యలు తీసుకోకుండా బహిరంగ ప్రదేశాల్లో పడేయడం ప్రభుత్వ ఆస్తుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంటుండడంఫోటోలో కనిపిస్తున్న దృశ్యాలను పరిశీలిస్తే, పెద్ద సంఖ్యలో ప్లాస్టిక్ కుర్చీలు, వీల్‌చైర్లు, సైకిళ్లు, ఫర్నిచర్ సామగ్రి, కార్యాలయ రికార్డులు ఉంచే అల్మారాలు, ఇతర పరికరాలు ఒక మూలన గుట్టలుగా పేరుకుపోయి కనిపిస్తున్నాయి.వీటిలో అనేక వస్తువులు పూర్తిగా పనికిరాని స్థితిలో కాకుండా మరమ్మతులు చేస్తే మళ్లీ వినియోగంలోకి తీసుకురాగలిగే అవకాశాలు ఉన్నాయని తెలిసి కూడా తెలియని విధంగా వ్యవహరిస్తూ ఉన్న వైనం ఇది.అయితే సంబంధిత అధికారులు వాటి సంరక్షణ, మరమ్మతులు, పునర్వినియోగంవంటి అంశాలనుపట్టించుకోకపోవడంతోక్రమంగా ఆస్తులులక్షలరూపాయలలో పాడైపోతున్నాయి .ముఖ్యంగా వర్షాకాలంలో తేమ, ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల ప్రభావంతో ఫర్నిచర్,లోహ వస్తువులు, ఇతర సామగ్రి దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ప్రభుత్వ శాఖల్లో ఆస్తుల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్లు నిర్వహించడం, కాలానుగుణంగా భౌతిక తనిఖీలు చేపట్టడం,పనికిరాని వస్తువులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం తప్పనిసరి. అయినప్పటికీ కొన్ని చోట్ల ఈ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయిఒకవైపు కొత్త ఫర్నిచర్ కొనుగోళ్లకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తుండగా, మరోవైపు ఇప్పటికే ఉన్న సామగ్రిని సంరక్షించడంలో విఫలమవడం ప్రజాధనవృథా కుకారణమ వుతోందని సామాజిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తులనుసక్రమంగా వినియోగిం చకపోవడం వల్ల భవిష్యత్తులో మరిన్ని నిధులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు వెంటనేస్పందించి ,కార్యాలయాల్లో ఉన్న ఫర్నిచర్ మరియు ఇతర సామగ్రిపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని,పనికొచ్చే వస్తువులను మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని,పూర్తిగా పనికిరాని వాటిపై నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యంవహించిన బాధ్యులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ సామగ్రి విలువ ఎంత?ఎప్పటి నుంచి ఇలా బహిరంగ ప్రదేశంలో పడివుంది?నిర్వహణ బాధ్యత ఎవరిది? మరమ్మతులతో ఉపయోగపడే వస్తువులను ఎందుకు నిర్లక్ష్యం చేశారు? ప్రజాధన నష్టానికి బాధ్యులు ఎవరు అనే ప్రశ్నలకు సమాధానం చెప్పే వారే కరువైనారని పలువురు పలు విధాలుగా చెప్పుకుంటున్నారు. అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచితంగా ప్రభుత్వం ద్వారా అందించవలసిన రిక్షాలను ఇవ్వకుండా నీరు వీర్యం చేస్తూ కాలయాపనతో దాటవేస్తున్న పయనం.ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు అందించవలసిన రిక్షాలను ఇవ్వకపోవడం లో ఆంతర్యం ఏమిటో తెలియరావడం లేదని వికలాంగులు మనోవేదనకు గురవుతున్నారు.ఇప్పటికైనా కలెక్టర్ చొరవ చూపి లక్షల రూపాయల విలువైన ఫర్నిచర్ ను చెత్తకుప్పలో నుండి కాపాడాలని పలువురు పలు విధాలుగా ఆరోపిస్తున్నలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులకు గండి కొట్టకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ పైనే ఉంటుందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కోదాడ ప్రాంత విద్యార్థులకు ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయం

## మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ- కోదాడ లో ఎన్ ఆర్ ఎస్ స్కూల్ ప్రారంభం.



**కోదాడ, జూన్ 11 (మీడియా టుడే)-:**

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ బాబు అన్నారు. కోదాడ పట్టణంలోని విద్యానగర్ లో ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ ఆర్ ఎస్ స్కూల్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకి మెరుగైన విద్య అందించి వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దేలా ఎన్ ఆర్ ఎస్ యాజమాన్యం, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు నైతిక, మానవతా విలువలు బోధించి విద్యార్థులను ఉన్నత పౌరులుగా తయారు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ పీ సీ సీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులకు మంచి బోధన అందిస్తూ జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్, ప్రాథమిక, హై స్కూల్ విద్యలో కూడా అవే ఫలితాలు సాధించాలన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులు అన్నిరంగాలలో రాణించేలా వారికి శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్యా బోధన చేసేందుకు సువిశాల క్యాంపస్ తో పాటు క్రీడలలో కూడా ట్రైనింగ్ ఇచ్చేందుకు పాఠశాల యాజమాన్యం ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, స్తానిక కౌన్సిలర్ తోట జ్యోతి, కాంగ్రెస్ నాయకులు తోట శ్రీను,కంభంపాటి శ్రీనివాస్, ఎన్ ఆర్ ఎస్ విద్యా సంస్థల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, లెక్చరర్లు నటరాజ్, ఉపేందర్, రజనీ కుమార్, పీ ఆర్ వో మల్లికార్జున రావు, పలువురు టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 16 సంవత్సరాల వృద్ధ కుక్క చెవిలో కర్ణ రక్తపు గడ్డకి శస్త్ర చికిత్స

**కోదాడ, జూన్ 11 (మీడియా టుడే)-:**

సాధారణంగా చిన్న పరిమాణంలో ఉండే కుక్కల జీవితకాలం 12 నుండి 16 సంవత్సరాలు, పెద్ద జాతి కుక్కల జీవితకాలం 10 నుండి 12 సంవత్సరాలు ఉంటుంది.కోదాడ పట్టణం లో ఒక జంతు ప్రేమికుల ఇంట్లో పామేరియన్ కుక్క ని 16 సంవత్సరాలుగా అల్లారుముద్దుగా సాకడం తో సాధారణ జీవితకాలం దాటినా ఆరోగ్యంగా ఉంటుంది. అనుకోకుండా ఒక చెవి ఉబ్బి దిండు లాగా లావుగా మారడంతో ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వచ్చారు కుక్క చెవిని పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అది చెవి పొరల మధ్య రక్తం పేరుకుపోయి గడ్డలాగా అయ్యిందని దానికి శస్త్ర చికిత్స ఒకటే మార్గమని, కాకపోతే వయసు మీరడం వలన మత్తు ఇచ్చే



క్రమములో ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించగా ఒకరోజు ఆలోచించి ఈరోజు ఆపరేషన్ కి తీసుకు వచ్చారు. అతి తక్కువ మోతాదులో జాగ్రత్తగా మత్తు ఇస్తూ విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించి పండు ముసలి వయసులో చెవినొప్పితో బాధపడుతున్న కుక్కకి, దాని బాధని చూపలేకపోతున్న కుటుంబానికి ఉపశమనం కలిగించారు శస్త్ర చికిత్సలో సిబ్బంది సాయికృష్ణ, చంద్రకళ, కర్ణ,రాజేష్ పాల్గొన్నారు

# ఉప్పల్ 10వ డివిజన్‌లో బీఆర్ఎస్ పటిష్టతకు కార్యాచరణ

**- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో బీఆర్ఎస్ నాయకుల భేటీ..**

**డివిజన్ పార్టీ పరిస్థితులపై చర్చ....!!**



**ఉప్పల్, జూన్ 11 (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ 10వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. బీఆర్ఎస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి పార్టీ ప్రస్తుత పరిస్థితులు, క్షేత్రస్థాయి అంశాలపై చర్చించారు.ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ప్రస్తావించిన అంశాలను నాయకులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ఉప్పల్ 10వ డివిజన్‌లో పార్టీ బలోపేతం, కార్యకర్తలను సమన్వయం చేయడం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరించారు.ఈ సందర్భంగా శంభీపూర్ రాజు స్పందిస్తూ.. డివిజన్‌లో పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి సోమసాని ప్రవీణ్, సోషల్ మీడియా మాజీ అధ్యక్షుడు వేముల వెంకట్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు అన్య వెంకటేష్, మాజీ సంయుక్త కార్యదర్శి సురవి సత్యపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ యువజన అధ్యక్షుడు అరటికాయల వంశీ ముదిరాజ్, బీసీ సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి మురళి, సంయుక్త కార్యదర్శి తుమ్మలపల్లి యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓం కార్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

**- ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్**

**ప్రభాకర్.. నాణ్యమైన సేవలు అందించాలని సూచన**



**ఉప్పల్, జూన్ 11(మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీనారాయణ నగర్‌లో ఓం కార్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన సేవలను అందుబాటు ధరల్లో అందించాలని నిర్వాహకులకు సూచించారు. సర్వీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక యంత్రాలు, సాంకేతిక సదుపాయాలను పరిశీలించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, బీజేపీ సీనియర్ నాయకులు రేవు నర్సింహా కురుమ, సర్వీస్ సెంటర్ నిర్వాహకులు చింతకుంట్ల అనిల్ రెడ్డి, చింతకుంట్ల పవన్ కుమార్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శని ఆదివారాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 11**

శని ,ఆది వారాల్లో మెదక్ పట్టణం ,మెదక్ ,హవేళి ఘనపూర్ మరియు చిన్న శంకరంపేట మండలాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం విద్యుత్తు స్తంభాలు,సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిర్వహణ ,చెట్టు కొమ్మల నరికివేత తదితర పనుల నిర్వహణమెదక్ విద్యుత్తు శాఖ ఏడీఈ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అంతరాయం లేకుండా అందించేందుకు జిలా కేంద్రమైన మెదక్ పట్టణం తో పాటు మెదక్ ,హవేళి ఘనపూర్ మరియు చిన్న శంకరంపేట మండలాలలో విద్యుత్తు స్తంభాలు, ,సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిర్వహణ ట్రీ కటింగ్తో పాటు ఇతర విద్యుత్తు సంబంధిత మరమ్మతు పనులు నిర్వహించనున్నందున శని ,ఆది వారాల్లో ఆయా ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దశల వారిగ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ విద్యుత్ శాఖ ఏడీఈ , మెదక్ పట్టణ ఏఈ ,మెదక్ మండలం ఏఈ మరియు చిన్న శంకరంపేట మండలం ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్తు తీగలను సరి చేయడం, సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిర్వహణ చేయడంతో పాటు ఇతర పనులు చేపట్టనున్న దృష్ట్యా విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని ఏడీఈ , ఏఈ లు కోరారు.

# ప్రత్యేక సమగ్ర సవరణపై ఆలేరు నియోజకవర్గ స్థాయి బీఎల్‌ఏల అవగాహన శిక్షణ సదస్సు

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 11**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బీఎల్ఏల అవగాహన మరియు శిక్షణ సదస్సు కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్షులు, ఆలేరుశాసనసభ్యులుప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఈ శిక్షణా శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సచిన్ సావంత్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్,మాజీ మంత్రివర్యులు బసవరాజు సారయ్య హాజరైయ్యారు.ఎంపీ చామల మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరియు ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల బి ఎల్ ఏ పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ సదస్సులో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రుశోభారాణి,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# నియంత్రణ లేని ఫీజుల్లో వసూలు

**ప్రవేట్ పాఠశాల యజమాన్యాల వైట్ కలర్ దోపిడి..**

**సమర్పించేందుకు (ఫీజుల చెల్లింపుకు) సిద్ధం కానున్న విద్యార్థుల తల్లిదండ్రులు..**

**గతంలో కరువైన అధికారుల పర్యవేక్షణ - ఈసారైనా పోషకులపై అధికారుల కరుణ ఉంటుందా..?**

**ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**






**జగిత్యాల మీడియా టుడే జూన్ 11**
వేసవి కాలం ముగియనున్న నేపథ్యంలో ఈ నెల 15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పున :ప్రారంభం కానున్నాయి.. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పది అని అంటుంటారు..కానీ ఈ రోజుల్లో మనం పరిశీలించినట్లయితే విద్య అనేది చాలా ఖరీదైనదిగా మారింది..ప్రభుత్వం ఎన్ని పాఠశాలలను ఏర్పాటు చేసిన చాలామంది ప్రైవేట్ పాఠశాలల వైపే మొగ్గు చూపుతున్నారు..ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధకులు ఉన్న అన్ని రకాల వసతులు సమకూర్చుతున్న కూడా ప్రైవేట్ పాఠశాలల ఉచ్చులో విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్నారు.. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉండడం గమనించాల్సిన అంశం..నర్సరీ నుండి వేళ్ళలో ఫీజులు ఉన్నా కూడా మరు మాట్లాడకుండా ఫీజులు దర్జాగా ప్రవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి.. అసలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు ఏ తరగతికి ఎంత మొత్తంలో ఫీజులు వసూలు చేయాలి .. వాటన్నిటిని తూచా తప్పకుండా పాటిస్తున్నాయా..? లేదా అనేది పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు చేష్టలూడి చూస్తున్నారు..

**ఈసారైనా అధికారుల పర్యవేక్షణ ఉంటుందా..?**

గతంలో ప్రైవేట్ పాఠశాల ల ఫీజుల వసూళ్లపై విద్యా శాఖ అధికారుల నియంత్రణ మరియు పర్యవేక్షణ అనేది ఎన్నడు ఉన్నట్టుగా కనిపించలేదు..ఈసారైనా సంబంధిత శాఖ అధికారులు ఆ పద్ధతికి స్వస్తి పలికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూలు పై నియంత్రణ కలిగి ఉంటారా.లేక గతంలో మాదిరి మాకెందుకులే అని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తారాఅసలు ఎందుకు విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల ఫీజు వసూళ్లపై కొరడా జులిపించడం లేదు వారికే తెలియాలి.ఇకనైనా ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజుల ను విద్యాశాఖ అధికారులు నియంత్రించాలని అందుకోసం ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని జిల్లా వ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు..

# లక్ష ఉద్యోగాల హామీ ఏమైంది

**నిరుద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యం**

**- ఖాళీ పోస్టుల భర్తీపై శ్వేతపత్రం విడుదల చేయాలి.. ఏఐవైఎఫ్ డిమాండ్**




**ఉప్పల్, జూన్ 11 (మీడియా టుడే ప్రతినిధి):**
లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ఆరోపించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఖాళీల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో నాయకులను అరెస్ట్ చేసి శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.ఈ సందర్భంగా కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ చూపడం లేదన్నారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ నియామకాల ప్రక్రియ నత్తనడకన సాగుతోందని విమర్శించారు.పోలీస్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమం, ఇంజనీరింగ్, రవాణా తదితర శాఖల్లో ఖాళీ పోస్టులు ఉన్నాయని, వాటిని శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని నోటిఫికేషన్లు విడుదల చేసినప్పటికీ మొత్తం ఖాళీలతో పోలిస్తే అవి చాలా తక్కువని అన్నారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో పాఠశాలల సంఖ్య తగ్గించే చర్యలు సరికాదన్నారు. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలకు బదులుగా శాశ్వత ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఏఐవైఎఫ్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, గిరిబాబు, శివకుమార్, వికాస్ రెడ్డి, ప్రీతం, సుదర్శన్, భరత్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు. అరెస్ట్ అయిన నాయకులను సీపీఐ శామీర్‌పేట్ మండల కార్యదర్శి డీజీ నరేంద్ర ప్రసాద్ పరామర్శించారు.

# రైతన్నలారా ఇకనైనా మారండి . రసాయన ఎరువులను వాడకండి

**-కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 11 :**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ రసాయన ఎరువుల ద్వారా పండిస్తున్న పంటలను కొని తినడమంటే పైసలిచ్చి రోగాలను కొని తెచ్చుకోవడమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రైతులంతా రసాయన ఎరువుల వాడకాన్ని విడనాడి ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే పంటకు మద్దతు ధర రాదనే బాధ అక్కర్లేదన్నారు. సేంద్రీయ వ్యవసాయం చేసిన రైతులు కోటీశ్వరులు అయ్యే అవకాశముందన్నారు. కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవు మళ్లించడమే ప్రధాని నరేంద్రమోదీ ధ్యేయమన్నారు. మోదీ 4400 రోజుల పాలన పూర్తి నేపథ్యంలో ఆయన స్ఫూర్తితో రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని క్రుషి విజార్ఘున కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మీ, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శత్రు నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, కేవీకే వ్యవస్థాపక సభ్యులు విజయపాల్ రెడ్డి, సీనియర్ సైంటిస్టు వెంకటేశ్వర్ రావు, కిసాన్ మోర్చా నాయకులు మహిపాల్ రెడ్డి, క్రిష్ణారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్ ను,ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. భూమి పూజ చేశారు. మొక్క నాటారు. ప్రక్రుతి వ్యవసాయం చేస్తున్న రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రుతి వ్యవసాయాన్ని పెంపొందించేం దరుకు క్రుషి విజార్ఘున కేంద్రం చేస్తున్న క్రుషిపై ఆరా తీశారు. అనంతరం బండి సంజయ్ ప్రసంగించారు. ముఖ్యాంశాలు:గోమాత, భూమాత, భరతమాత నినాదంతో మూడేళ్లపాటు 6 వేల 18 మంది రైతులతో 19 గ్రామాల్లో 10 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తూ, రాబోయే రోజుల్లో 50 వేల ఎకరాల్లో సాగు లక్ష్యంగా ముందుకు సాగుతున్న జమ్మికుంట క్రుషి విజార్ఘున కేంద్రం నిర్వాహకులను,సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఈ దేశంలో కోటి మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయంవైపు మళ్లిస్తానని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు స్ఫూర్తితో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రాబోయే రెండేళ్లలో 25 వేల మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయం వైపు మళ్లిస్తా. జమ్మికుంట కేవీకే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.రసాయన ఎరువులతో వ్యవసాయం చేస్తూ అధిక పంట పండిస్తూ,రోగాలు కొని తెచ్చుకుంటున్నాం. ఉజ్బెకిస్తాన్ వంటి దేశం రసాయనాలు వాడటంవల్ల సర్వనాశనమైంది. దేశానికి అన్నపూర్ణగా విలసిల్లిన పంజాబ్ లో రసాయన ఎరువుల వాడకం ఎక్కువ కావడంవల్ల క్యాన్సర్ రోగులు ఎక్కువయ్యారు. క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యేక ట్రైన్ వెళుతున్న ద్రుశ్యాలు అత్యంత బాధాకరం.

# ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీలకు ఈవీ బైక్‌లు అందించాలని వినతి

**- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు**



**ఉప్పల్, జూన్ 11 (మీడియా టుడే ప్రతినిధి):**
తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈవీ బైక్ పథకం ద్వారా ఉప్పల్ నియోజకవర్గంలోని అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు బైక్‌లు అందేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ నేతలు వినతి పత్రం అందజేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎస్సీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితాను పరిశీలించి, వెంటనే ఈవీ బైక్‌లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్‌ఆర్ మోహన్, ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, అకిటి ఆగం రెడ్డి, పోలేపాక అంజయ్య, నూతనకంటి రాజు, వంశీ, సర్ఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సాహితి కళాశాల విద్యార్థిని రిశ్వితకు ఘన సన్మానం



**నారాయణఖేడ్, జూన్ 11:**
సాహితి జూనియర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని రిశ్విత రాష్ట్ర స్థాయిలో స్టేట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా కళాశాల యాజమాన్య బృందం, అధ్యాపక బృందం గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిశ్వితకు శాలువా కప్పి అభినందనలు తెలియజేస్తూ ఆమె ప్రతిభను కొనియాడారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ మాట్లాడుతూ కష్టపడి చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు తమ విజయానికి కారణమైన గురువులు, తల్లిదండ్రులను ఎప్పటికీ మరిచిపోకూడదని, అదే నిజమైన క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. రిశ్విత సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, ఆమె పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమ వల్లే ఈ విజయాన్ని అందుకుందని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు భీమనపల్లి కిషన్, నరేష్ కుమార్ చారి, అనిల్ కుమార్, అధ్యాపకులు బాల్‌రాజ్, మాణిక్ ప్రభు, ప్రతాప్, గణపతి, విట్టల్, వేణుమాధవ్, స్రవంతి, సుష్మ, నీరజతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

**వైద్యం అందించాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 11**
వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ ఎన్ సీ నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## ఈ నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్ సీఎం చేతుల మీదుగా ప్రారంభం

**-మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 11 :**
కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఏడుగురికి శిక్ష

**మీడియా టుడే ప్రతినిధి**



**నిజామాబాద్ జిల్లా జూన్ 11 :** ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఏడుగురిని కోర్టులో హాజరు పరచగా ఆరుగురిని ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 60000/- రూపాయల జరిమానా ఒకరికి నాలుగు రోజుల చొప్పున సాధారణ జైలు శిక్ష, జె ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ సరళ రాణి విధించినారు. రాత్రి సమయంలో గోవింద్ పెట్ ఎక్స్ రోడ్ నందు పర్మిట్ రూమ్ నిర్ణీత సమయం తర్వాత తెరిచి ఉంచిన దుకాణాన్ని, అదేవిధంగా యజమానికి 2550/- రూపాయల జరిమానా విధించారు. వాహనదారులు తమ వాహనాలకు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు, జైలు శిక్ష పెంచారని ఆర్మూర్ పట్టణం నందు దుకాణ యజమానుదారులు తమ యొక్క దుకాణాలను నిర్మిత సమయంలోపు మూసివేయాలని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## బోర్నపల్లి సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ 41వ జన్మదిన వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 11**



జిల్లాలోని టేకుమట్ల మండలంలోని బూర్నపల్లి గ్రామ సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ 41వ జన్మదినం సందర్భంగా అభిమానులందరూ కృప బేకరీ దగ్గర శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసిన అభిమానులు,మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ప్రజలకు మరింత సేవ చేయాలని కష్టం వచ్చినప్పుడు అండగా ఉండాలని ప్రజల మనిషిగా జీవించాలని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని మీ సేవలు అద్భుతం అని కోరుతున్నాం. మాకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆశిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మారపల్లి మల్లేష్, రామ్ చందర్ మాదిగ,సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి,ఆంధ్రప్రభ రిపోర్టర్ ఓం నారాయణ,వినాయక షాప్ యజమాని రమేష్,నిక్కి, మహేష్,అజయ్, రాజేందర్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.,

**ప్రతి చిన్నారి పాఠశాలలో ఉండాలి. పనిస్థలాల్లో కాదు**

**అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ**

**బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, స్వేచ్ఛాయుత బాల్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు.**



**వనపర్తి జిల్లా మీడియాటుడే ప్రతినిధి. సి రమేష్ రెడ్డి (జూన్ 11 )**

అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ పిల్లల బాల్యాన్ని, వారి భవిష్యత్తును దోచుకునే సామాజిక దురాచారం. ప్రతి చిన్నారి విద్యను అభ్యసిస్తూ ఆనందంగా ఎదిగే హక్కు కలిగి ఉన్నారు. బాల కార్మికులను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి వారిని విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి ప్రతి పౌరుడు సహకరించాలనారు బాల కార్మిక రహిత సమాజ నిర్మాణమే నిజమైన అభివృద్ధికి నాంది. పిల్లల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా అందరం బాధ్యతతో పనిచేస్తూ బాల్యాన్ని కాపాడి బాల కార్మికత్వాన్ని నిర్మూలిద్దామని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమశాఖ అధికారి సుధారాణి వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చిన్నమ్మ తామస్,జిల్లా బాలల సంరక్షణ అధికారి, రాంబాబు, సఖి సెల్టర్ అడ్మినిస్టేటర్, కవిత తదితరులు పాల్గొన్నారు


## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పరిశీలించిన : జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 11**

కోహెడ మండలంలో తంగళ్లపల్లి గ్రామ శివారులో దాదాపు 23 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ ప్రాంతం మొత్తం కలియ తిరిగారు. రాష్ట్రంలోనే నిర్మాణ పురోగతిలో అగ్రస్థానంలో ఉందని 23 ఎకరాల్లో అతి పెద్ద విద్యాసంస్థ నిర్మాణం కావున మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో యుద్ధ ప్రతిపాదకన పూర్తి చెయ్యాలని ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చుట్టూ కొండల నడుమ పచ్చని చెట్ల మధ్య నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్రంలో ఒక రోల్ మెడల్ గా నిలుస్తుందని తెలిపారు. రెవెన్యూ అధికారులు తరుచు పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

# పోలీస్ కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో అధునాతన సాంకేతిక పరికరాలను ప్రారంభించిన : సీపీ గౌష్ ఆలం





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 11 :**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.?కమిషనరేట్ వాహనాల నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు గాను రూపొందించిన 'టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్' మరియు 3 హెచ్.పి కంప్రెషర్‌తో కూడిన టైర్ చేంజర్ టూల్‌లను సీపీ పరిశీలించి,వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ?మోటార్ ట్రాన్స్‌పోర్ట్ గ్యారేజ్ నందు ఈ నూతన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా ఇక్కడ పనిచేసే మెకానిక్‌లకు వాహనాల రిపేర్ పనులు సులభతరం అవుతాయి. ఈ హైడ్రాలిక్ లిఫ్ట్ ద్వారా వాహనాన్ని సులభంగా పైకి లేపి, కింది భాగంలో ఉండే ఎలాంటి మరమ్మత్తులనైనా ఎంతో సురక్షితంగా, వేగంగా చేసుకునే వీలుంటుంది. అలాగే 3 హెచ్.పి కంప్రెషర్ టైర్ చేంజర్ టూల్ ద్వారా వాహనాల టైర్ల మార్పిడి ప్రక్రియ మరింత సులభం కానుందన్నారు. ?సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు త్వరితగతిన అందుబాటులో ఉంటాయని సీపీ పేర్కొన్నారు. గ్యారేజ్ నిర్వహణను, వాహనాల భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వు విభాగానికి ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు మేడ కిరణ్ కుమార్, రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన అధికారులు, మెకానిక్‌లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**-జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి నాగిరెడ్డి**

**-వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించాలి**

**-డాక్టర్ ఇర్ఫాన్ ఆక్షన్‌ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి 11**

:పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా భావించాలని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్షన్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వెటర్నరీ శాఖ మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఆర్డీవో టి నాగిరెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి పీవీ రమణారెడ్డి, జిల్లా వెటర్నరీ అండ్ అనిమల్ అస్బెండరీ అధికారి డాక్టర్ కె. రమేష్ లు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో రసాయనాలను క్రమంగా తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడటం చేయడం అవసరమని అన్నారు.రోజు రోజుకు ప్లాస్టిక్ వాడకం పెరిగిపోవడం బాధాకరమని ప్లాస్టిక్ సంచులు, కవర్లు వాడిన తర్వాత గడ్డిలో వేయడం వల్ల పశువులు,మూగ జీవాలు తినడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తుంది అని అన్నారు.ముఖ్యంగా రసాయనాల నియంత్రణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ప్రతీ ఒక్కరు భాద్యతగా తీసుకోవాలని అన్నారు. ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల ముఖ్యంగా వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం ఉంటుందని తద్వారా ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. పర్యావరణ మార్పుల వల్ల భూమి వేడెక్కడం, భూగర్భ జలాలు అడుగంటడం, అడవులు క్రమంగా తగ్గిపోవడం వంటి పరిస్థితులను చూస్తున్నామని భవిష్యత్ చాల ప్రమాదకరంగా ఉంటుందని ఇందుకోసం ప్రతిఒక్కరు సామాజిక భాద్యతగా పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడుకోవాలని అన్నారు. ఇందుకోసం ఆక్షన్ ఎయిడ్ పని చేస్తున్న ప్రాంతాలలో గ్రామ స్థాయి నుండి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం సమన్వయం చేయగా ఎల్ఆర్పీ ప్రతినిధులు వివిధ సంస్థల నాయకులు బట్టు రామచంద్రయ్య,కె శ్రీశైలం,వినోద్, ఎల్ఆర్పీ ప్రతినిధులు జె కవిత టి చంద్రకళ,అనూష, శిరీష,ప్రసంగించగా యాభై మంది పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన ఏఎస్సై కుటుంబానికి విడో కార్పస్ ఫండ్ లక్ష చెక్ ను అందజేసిన జిల్లా ఎస్పి సునిత రెడ్డి, ఐపీఎస్

**చనిపోయిన పోలీసు కుటుంబాలకు అన్ని వేళలా అండగా నిలుస్తాం జిల్లా ఎస్పీ**

**పోలీసు కుటుంబాల సంక్షేమమే పోలీసుశాఖ కర్తవ్యం**

**పోలీసు కార్పస్ విడో ఫండ్ పోలీసు కుటుంబాలలో ఆర్థిక భరోసా కల్పిస్తూ,**

**సంక్షేమానికి కొత్త వెలుగులు నింపుతోందని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు.**




**వనపర్తి జిల్లా మీడియాటుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 11 )**

వనపర్తి జిల్లా జిల్లా పోలీసు కార్యాలయంలో, జనవరిలో బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా పానుగల్ పోలీస్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తు మరణించడం జరిగింది రాందాస్ భార్య లావణ్యకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పోలీసు విడో కార్పస్ ఫండ్ కింద రూ. 1,00,000/- రూపాయల చెక్‌ను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసుశాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ద్వారా వారికి అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను సాధ్యమైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా, మరణించిన పోలీసు కుటుంబ సభ్యుల స్థితిగతులను తెలుసుకుని, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను ఆరా తీశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాల సంక్షేమం పోలీసుశాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తూ, వారికి నిరంతరం సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ కూడా త్వరితగతిన అందేలా కృషి చేయాలని కార్యాలయ ఏ.ఓ. కీ జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయం ఏ.ఓ. సునందన, సూపరింటెండెంట్ ఇంతియాజ్ మరణించిన ఏఎస్సై,రాందాస్ భార్య లావణ్య ,కూతురు నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# GHMC అంబర్పేట్ సర్కిల్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

**అక్రమ నిర్మాణాల మీద చర్యలు తీసుకోని GHMC కమీషనర్, సికింద్రాబాద్ జోనల్ కమీషనర్,అంబర్పేట్ డిప్యుటీ కమీషనర్**

**అక్రమ నిర్మాణాల విషయంలో తెలంగాణ హైకోర్ట్ ఆదేశాలను GHMC అధికారులు గౌరవిస్తలేరు - బాపట్ల కృష్ణమోహన్**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 11:**

అంబర్పేట్ బాపు నగర్ అంబికా సారీస్ పక్కన నిర్మిస్తున్న నిర్మాణం అక్రమమా? సక్రమమా? అంబర్పేట్ సర్కిల్ డిప్యుటీ కమీషనర్ సమాధానం చెప్పాలి.ఐదు ఫ్లోర్లు పెంట్ హౌస్ కూడా వేశారు.అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఐదు ఫ్లోర్లు ఒ పెంట్ హౌస్ వేసే దాకా +ఎవీజ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు ? ు+దీూఔూ / బిల్డ్ నౌ లో అనుమతి తీసుకున్న దానికంటే ఎక్కువ అంతస్తులు నిర్మించడం. సెట్‌బ్యాంక్ ఉల్లంఘనలు అంటే స్థలాన్ని వదలకుండా నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు చేస్తున్నారు. కమర్షియల్ మార్పులు అంటే నివాస భవనాలను వాణిజ్య సముదాయాలుగా మారుస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేస్తుంటే తక్షణమే ఆ నిర్మాణంను ఆపితే యజమానికి నష్టం జరుగదు. లేకపోతే అట్టి అక్రమ నిర్మాణంను అడ్డుపెట్టుకొని అవినీతి +ఎవీజ అధికారులతో కుమ్మక్కై కొందరు ప్రజాప్రతినిధులు / రాజకీయ నాయకులు / మీడియా ప్రతినిధులు అక్రమ నిర్మాణ యజమాని వద్ద అక్రమంగా డబ్బులు తీసుకుంటుంద్రు అని నిత్యం ఫిర్యాదులు.వీళందరు కలిసి ప్రాపర్టీ ట్యాక్స్ విషయంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆధాయానికి గండి కొడుతున్నారు.ఇలా చేయడం వల్ల ప్రజాస్వామ్యానికి, వ్యవస్థలకు తీరని నష్టం.మున్సిపల్ చట్టాలను, ు+దీూఔూ నిబంధనలు ఉల్లంగించి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు అని గతంలో కూడా "మీడియా టుడే" లో వార్త కథనాలు వచ్చాయి. అధికారులు చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. కానీ ఈరోజు వరకు ఎలాంటి చర్యలు లేవు అంటే అవినీతి కి పాల్పడుతున్న అంబర్పేట్ జిహెచ్ఎంసి అధికారులు అని క్లియర్ గా అర్థం అవుతుంది. నిబంధనలను ఉల్లంఘించిన వాటిపై +ఎవీజ కమిషనర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసి భవనాలను సీజ్ చేస్తున్నాం అన్నారు కానీ ఆలా జరగడం లేదు.సీజ్ చేసిన భవనాలు పూర్తి కూడా అయి గృహప్రవేశం అయిన సందర్భాలు ఎన్నో.రాజకీయ రక్షణ, ఉన్నతాధికారుల అండదండలు ఉండటం వల్లనే అవినీతి అధికారులు వందల కోట్ల అక్రమాస్తులను కూడబెట్టగలుగుతున్నారు.తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకుండా కొందరు ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారు అని అర్థం అవుతుంది.ఇలాంటి అక్రమ నిర్మాణాల గురించి నిత్యం ప్రభుత్వ అధికారిక మాద్యమాలు అయిన ట్విట్టర్ / ఇంస్టాగ్రామ్ / ఫేస్ బుక్ ద్వారా సీఎం కమ్ పురపాలక శాఖ మంత్రివర్యులు రేవంత్ రెడ్డికి,తెలంగాణ పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ (వీూఖణ) ముఖ్య కార్యదర్శికి,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వీూడఖణ ఒ ఎవీణూ) జయేష్ రంజన్,× ూూ కు,జిహెచ్ఎంసి కమీషనర్ కు,సైబరాబాద్ కమిషనర్ కు, మల్కాజిగిరి కమీషనర్ కు, అన్ని జోనల్ కమిషనర్లకు కు, డిప్యుటీ కమీషనర్లకు వందల ఫిర్యాదులు. +ఎవీజ ట్విట్టర్ ఆన్లైన్ లో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుంటాం అని సమాధానం వస్తుంది కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు ? అక్రమ నిర్మాణాల విషయంలో తెలంగాణ హైకోర్ట్ ఆదేశాలను గౌరవించరు ఎందుకు ?అక్రమ నిర్మాణాల ముందు అవి 'నిబంధనలను ఉల్లంఘించిన కట్టడాలు' అని తెలిసే విధంగా బోర్డులు పెట్టాలని హైకోర్టు గతంలో అభిప్రాయం వ్యక్తం చేసింది. అయినా అధికారులు అలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు?.ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ అక్రమ నిర్మాణాల పై మౌనం వహిస్తే ఎట్లా ? అంబర్పేట్ సర్కిల్ లో చాలా అక్రమ నిర్మాణాల ఫిర్యాదులు ఉన్నాయి వీటిపై పూర్తిగా విచారణ జరిపించాలి... బాపట్ల కృష్ణమోహన్.

## ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీ.

**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 11):**



జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అచ్చంపేట పట్టణంలోని శ్రీనివాస ట్రేడర్స్ లో గురువారం అధికారులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏవో కృష్ణయ్య, ఎస్సై సద్దాం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు స్టాక్ బోర్డులను అప్డేట్ చేయాలన్నారు. రైతులకు ఎరువులు అమ్మినప్పుడు ఫోన్ నెంబర్ సంతకంతో కూడిన బిల్లులు తప్పక ఇవ్వాలని సూచించారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా విక్రయించిన, గడువు ముగిసిన విత్తనాలను రైతులకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మట్టి మాఫియా అరాచకం పరాకాష్టకు
## విధి నిర్వహణలో ఉన్న జీపీఓపై దాడి దారుణం

**మాదన్నపేట జీపీఓ నరసింహస్వామిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి**

**మట్టి మాఫియా ఆగడాలను అరికట్టకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవు**

**బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్ రావు**

**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 11, మీడియా టుడే.**




నర్సంపేట నియోజకవర్గంలో అధికార పార్టీ అండదండలతో మట్టి మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోతోందని, అక్రమ మట్టి దందాలను ప్రశ్నిస్తున్న అధికారులపై దాడులకు పాల్పడడం అత్యంత ప్రమాదకర పరిణామమని బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్ రావు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులు విధి నిర్వహణలో భాగంగా నిబంధనలు పాటించాలని సూచిస్తే వారిపైనే దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అండతో కొందరు మట్టి మాఫియా నిర్వాహకులు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులను బెదిరిస్తూ అక్రమ అనుమతులు పొందుతున్నారని ఆరోపించారు. మాదన్నపేట గ్రామానికి చెందిన జీపీఓ నరసింహస్వామి తన విధులను నిర్వర్తిస్తున్న సమయంలో ఆయనపై జరిగిన దాడి అత్యంత దారుణమని, ప్రభుత్వ ఉద్యోగిపై చేయి చేసుకోవడం చట్ట పాలనను, ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని పేర్కొన్నారు. ఈ ఘటనలో పాల్గొన్న వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా మట్టి అక్రమ రవాణా, అనధికార తవ్వకాలపై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు సమర్థవంతంగా స్పందించడం లేదని విమర్శించారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితిలో, విధులు నిర్వహిస్తున్న అధికారులే దాడులకు గురవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు శాఖల ఉన్నతాధికారులు తక్షణమే ప్రత్యేక విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీయాలని, దాడికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ప్రభుత్వ అధికారులు ఎలాంటి భయాందోళనలు లేకుండా విధులు నిర్వహించేలా భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం నర్సంపేట నియోజకవర్గంలో మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు చేపడతామని తక్కల్లపల్లి రవీందర్ రావు హెచ్చరించారు.హైలైట్"అధికారులకే రక్షణ లేని పరిస్థితి ఏర్పడితే సామాన్య ప్రజల భద్రత ఎక్కడ..? మట్టి మాఫియా ఆగడాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలి." -- తక్కల్లపల్లి రవీందర్ రావు

## గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణ ను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 11**

జిల్లాలోగర్భస్థ శిశువుల లింగ నిర్ధారణను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో పీసీ పీఎన్డీటీ, మరియ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు అమలుపై వైద్య, పోలీస్, ఐఎంఏ,మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీసీ పీఎన్డీటీ చట్టం మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ వైద్య సంస్థలు నమోదు ప్రక్రియను పూర్తి చేసి, చట్టపరమైన మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించారు.వైద్య సేవలు ప్రజలకు నాణ్యంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఐఎంఏ అధ్యక్షులు డా. కె ఎస్ కిరణ్, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సదానందం, డిప్యూటీ వైద్యాధికారి డా. శ్రీదేవి, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**లే అవుట్ ఓపెన్ స్పేస్‌లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు**

**బడులు, అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి**

**ప్రమాదాలు జరుగకుండా పాడుబడిన బావులను పూడ్చివేయించాలి**

**ఎం.పీ.ఓలతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాదు జూన్11 (మీడియా టుడే ప్రతినిధి):**

లే అవుట్ ప్లాట్లకు సంబంధించిన ఓపెన్ స్పేస్‌లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తూ ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మండల పంచాయతీ అధికారుల (ఎం.పి.ఓలు)తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లే అవుట్‌లలో ప్రజా అవసరాల కోసం 10 శాతం మేరకు కేటాయించబడిన ఓపెన్ స్పేస్‌లు, పార్కులు, ఇతర సామూహిక వినియోగ స్థలాలను పరిరక్షించడం అధికారులు, స్థానిక సంస్థల బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎం.పీ.ఓలను ఆదేశించారు. పలుచోట్ల ఓపెన్ స్పేస్ లలో నిర్మాణాలు జరుగుతున్నాయని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని, సంబంధిత ఎం.పీ.ఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టే వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినా, అవకతవకలకు ఆస్కారం కల్పించినా సంబంధిత మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులపై వేటు తప్పదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి మండలంలో లే అవుట్ ఓపెన్ స్పేస్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలు లేదా అనధికార నిర్మాణాలు గుర్తిస్తే వెంటనే నోటీసులు జారీ చేసి, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాములు, తేళ్ళు, ఇతర విష కీటకాల బారిన పడి విద్యార్థులు ప్రమాదాలకు లోను కాకుండా బడులు, అంగన్వాడి సెంటర్ల పరిసరాలలో పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు వంటివి ఉన్నట్లయితే వెంటనే వాటిని శుభ్రం చేయించాలని అన్నారు. సర్పంచ్ లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వాములు చేస్తూ అవసరమైతే శ్రమదానం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా నిరుపయోగంగా పాడుబడిన బావులు ఉంటే, తక్షణమే వాటిని పూడ్చివేయించాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర పరిసరాల వల్ల ఎక్కడైనా విద్యార్థులు ఎవరైనా ప్రమాదానికి గురైతే సంబంధిత ఎం.పీ.ఓలు, పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె కాలం హామీలు అమలు చేయాలి

**-ఉమ్మడి జిల్లాలో మేజర్ గ్రామాలకు ఆర్టీసీ బస్ సర్వీసులు పునరుద్ధరించాలి.**

**-సురవరం విజయలక్ష్మి ఏఐటీయూసీ జాతీయ నేత.**

**- ఆర్టీసీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రీజినల్ మేనేజర్ కి వినతి.**



**మహబూబ్‌నగర్, జూన్11(మీడియా టుడే):-**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రథచక్రాలకు ఊపిరైన ఆర్టీసీ కార్మికుల న్యాయమైన ప్రభుత్వంలో విలీనం, యూనియన్స్ పునరుద్ధరణ డిమాండ్ ను తక్షణమే అమలు చేయాలని ఏఐటీయూసీ జాతీయ నేత సురవరం విజయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఏఐటీయూసీ అనుబంధ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేతృత్వంలో మహబూబ్ నగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పి.సంతోష్ కుమార్ కి ఆర్టీసీ సమ్మె కాలం హామీలు వెంటనే అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సురవరం విజయలక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు రక్త మాంసంలను కరిగించి ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. లక్షలాదిమంది పేదలకు నిత్యం ఆర్టీసీ బస్సు ద్వారా గమ్యాలకు క్షేమంగా చేరవేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం తిలోదక విధానాలతో నిత్యం కార్మికులు అనేక ఇబ్బందులకు, వేధింపులకు,పని భారలతో బస్సు స్టీరింగ్ పైన ఊపిరి వదులుతున్నారని వాపోయారు. మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం కార్మికుల శ్రమ ఫలితమేనని అన్నారు. గత పాలకుల నియంతృత్వ పోకడలతో ఆర్టీసీ రంగంలో యూనియన్స్ రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం, సమ్మె కాలంలో ప్రభుత్వం అంగీకరించిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం,యూనియన్స్ పునరుద్ధరణ చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాట మారుస్తే ప్రభుత్వ మనగాడ సాధ్యం కాదని ఇతవుపలికారు. ఉమ్మడి జిల్లాలో మేజర్ గ్రామపంచాయతీలకు గతంలో రద్దు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధనకే కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్, ఏఐటీయూసీ గద్వాల జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు, ఏఐటీయూసీ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి సురేష్, ఉమ్మడి ఏఐటీయూసీ నాయకులు నాగార్జున.పాముల ఆంజనేయులు,మహిళా సంఘం నేత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# గుక్కెడు నీటి కోసం గోసబడుతున్న నల్లమల చెంచులు.

**సూర్యుడు ఉదయిస్తేనే గొంతు తడిచే పరిస్థితి.**

**కరెంటు లేక, సోలార్‌పైనే ఆధారం - 18 చెంచుపెంటల్లో తీవ్ర ఎద్దడి.**



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 11):**

ఆధునిక సమాజం అంగారకుడిపైకి దూసుకెళ్తున్నా నేటి ఆధునిక పరిజ్ఞానంలో అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అడవి బిడ్డల దాహం తీరడానికి మాత్రం ఇప్పటికీ సూర్యభగవానుడే దిక్కవుతున్నాడు. పొద్దు పొడిస్తేనే వారి గొంతు తడుస్తుంది.. లేదంటే గుక్కెడు నీటి కోసంఅలమటించాల్సిందే.నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అటవీ ప్రాంతంలోని పలు చెంచుపెంటల్లో తాగునీటి కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది అధికారులు మారినా అడవి బిడ్డల నీటి గోస మాత్రం తీరడం లేదు. 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా చెంచుపెంటల పరిస్థితి తయారైంది.?సోలార్ కరుణిస్తేనే నీళ్లు వచ్చేది!?నల్లమల పరిధిలోని మల్లాపూర్ నుంచి మొదలుకొని మేడిమలికల, సంగడిగుండాల వరకు దాదాపు 18 చెంచుగుడాల్లో (పెంటల్లో) కరెంట్ సౌకర్యం లేదు. దీంతో అక్కడి ప్రజల తాగునీటి అవసరాల కోసం అధికారులు సోలార్ పంపులను ఏర్పాటు చేశారు. అయితే, ఈ సోలార్ పంపులు కేవలం ఎండ ఉన్నప్పుడు మాత్రమే పనిచేస్తాయి. ఉదయం సూర్యుడు ఎప్పుడు ఉదయిస్తాడా అని చెంచులు బొట్టు బొట్టు నీటి చుక్క కోసం ఎదురుచూడాల్సిన దీనస్థితి నెలకొంది. ఆకాశం మబ్బు పట్టినా, శీతాకాలంలో ఎండ రాకపోయినా సోలార్ పంపులు నడవక గొంతు ఎండిపోవాల్సిందేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోసార్లు ?అధికారులకు మొరపెట్టుకున్నా తమను పట్టించుకునే నాధుడు కరువయ్యాడని పెంటల్లో నివసిస్తున్న గిరిజన చెంచులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఉన్న తాగునీటి కష్టాలపై ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని చెంచులు ఆరోపిస్తున్నారు. శాశ్వత తాగునీటి సౌకర్యం లేదా నిరంతర విద్యుత్ సరఫరాను కల్పించడంలో యంత్రాంగం పూర్తిగా విఫలమైందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, కరెంటు లేని ఆ 18 చెంచుపెంటల్లో ప్రత్యామ్నాయ నీటి వసతులు కల్పించి, తమ దాహార్తిని తీర్చాలని నల్లమల చెంచులు డిమాండ్ చేస్తున్నారు.

# నకిలీవిత్తనాలనుఅరికట్టి రైతులు నష్టపోకుండా చూడాలి

**లైసెన్స్ లేనివిత్తనాలషాపులపై చర్యలు తీసుకోవాలి**

**రైతుసంఘంరాష్ట్రనాయకుడు గుడవర్తి డిమాండ్**

**నేలకొండపల్లి జూన్11మీడియా టుడే ప్రతినిధి**



ఖమ్మం జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టి. రైతులు నష్టపోకుండా చూడాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గూడవర్తి నాగేశ్వరరావు వ్యవసాయ అధికారులను కోరారు.లైసెన్స్‌లేకుండావిత్తనాలవిక్రయాలు చేపడుతున్న షాపులపై వెంటనే చర్యలు తీసుకొని నకిలీ విత్తనాలను అరికట్టాలని ఆయనకు డిమాండ్ చేశారు. గురువారం నేలకొండపల్లిలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ.గత పంటలో నకిలీ విత్తనాల వల్ల రైతులు పెద్ద ఎత్తున దాన్యంలో తాలువచ్చి మోసపోవడంతో పాటు తీవ్రంగానష్టపోయారని ఆయనచెప్పారు.పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న విత్తనాల షాప్ ల వల్ల రైతులకు ఈ పరిస్థితి వస్తుందని లైసెన్సు లేని షాపులపై వెంటనే తహసిల్దార్. పోలీస్. వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు,అనేక విత్తనాల షాపుల్లో నకిలీ విత్తనాలను తీసుకొచ్చి రైతులను మోసం చేస్తున్న వారిపై తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రస్తుతసీజన్కుసంబంధించి రైతులకుసరిపడాపురుగు మందులు.ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని. గుడవర్తి కోరారు..

# కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పేదలకు వరం

## -ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



**మహబూబ్‌నగర్. జూన్ 11(మీడియా టుడే):-**
పేదల పాలిట వరంగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన 165 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆడపిల్ల పెళ్లి చేయడం అనేది పేద కుటుంబాలకు పెద్ద భారమని చెప్పారు. పెళ్లి అనంతరం ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆశీస్సులతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్ నగర్ ను మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేయడమే కాకుండా ముఖ్యమంత్రి గారిని ఒప్పించి వేలకోట్ల రూపాయలను తెచ్చి మన మహబూబ్ నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు చెప్పారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. ప్రధానంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో మహిళల పేరుతోనే అనేక పథకాలు అమలు చేయడమే కాకుండా, ప్రతి పేద ఇంటి అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రతి ఇంట్లో వెలుగు నింపుతున్నామని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు తాహెర్, గులాం జహీర్, ఫక్రు, మజ్జీద్, నాయకులు అజ్మత్ అలి, ఖాజా పాషా, మోసిన్ , మోయిజ్, అలీం మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలోని బల్క్ భూములు సాదా బైనామా రెవిన్యూ సదస్సులలో అందించిన

# దరఖాస్తుల పరిష్కారానికి రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 11**
జిల్లాలో బల్క్ భూములు, సాదా బైనామా మరియు రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి రెవెన్యూ అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారంఐడిఓసికార్యాలయంలో బుల్క్ భూ సమస్యలు,సాదా బైనామామరియుౌ ంవెన్యూసదస్సులలో వచ్చిన దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా సర్టిఫికేట్లు జారీ తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బల్క్ భూ సమస్యలు, సాదా బైనామా కేసులు మరియు ప్రజల నుంచి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులపై వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు బుల్క్ భూముల సర్వే జరుగుతున్నదని తెలిపారు. సర్వే లో వేగం పెంచి నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. సాదా బైనామా, రెవెన్యూ



సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగావ్యవహరించాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లు త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ సేవా కేంద్రాల ద్వారా జారీ చేసే సర్టిఫికేట్లు జాప్యం లేకుండా సత్వరం జారీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్నందున ఆలస్యానికి తావు లేకుండా జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనం కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంతకుమారి, భూపాలపల్లి కాటారం డివిజన్ ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండలంలో ప్రైవేట్ ఆస్పత్రిపై అకస్మిక తనిఖీ



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా జూన్ 11)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ప్రైవేట్ ఆస్పత్రి తిరుమల నర్సింగ్ హోమ్‌లో అనుమానాస్పద గర్భస్రావం జరిగినట్లు సమాచారం అందడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ తన బృందంతో కలిసి అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా లావుడియా జ్యోతిక అనే మహిళకు సంబంధించి కుటుంబ నియంత్రణ ట్యూబెక్టమీ ఆపరేషన్ అనుమానాస్పదంగా జరిగినట్లు అధికారులు గుర్తించారు. సంబంధిత కేసు వివరాలను పరిశీలించిన అధికారులు ఆసుపత్రి రికార్డులు, కేసు షీట్లు మరియు ఇతర ముఖ్య పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు మహబూబాబాద్ జిల్లా పరిధిలోకి రాకపోవడంతో, పూర్తి వివరాల కోసం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. తనిఖీల సందర్భంగా ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌ను అధికారులు సీజ్ చేశారుఈ తనిఖీ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పి.ఓ. ఎంహెచ్ఎన్ డాక్టర్ విరాజిత, డిప్యూటీ డెమో రాజ్‌కుమార్, లోక్య, ప్రశాంత్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన ఈర్ల రాజు ముదిరాజ్

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే , జూన్ 11 :**



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ బలోపేతం, మండల పరిధిలో చేపట్టాల్సిన సంస్థాగత కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నట్టు తెలిపారు.

## అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 11 :**



ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన రాజమల్లు ఇంటిని అదే గ్రామానికి చెందిన అబ్దుల్ బారి అనే వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పు పెట్టడం వల్ల ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. గురువారం పిప్రి గ్రామానికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపి అయ్యప్ప ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిప్రి సర్పంచ్ బందెల కిరణ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కె సి. ముత్తెన్న, అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, వైస్ చైర్మన్ చేపూర్ గణేష్, సభ్యులు అలిశెట్టి నరేష్, లింగారెడ్డి, వజ్ర ఒడ్డెన్న, షేర్ ఒడ్డెన్న, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు.

**రైతుల తెచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్.**



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 11):**
అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం లోని కొండనాగుల గ్రామంలో వ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్లు కొనుగోలు చేస్తున్న కేంద్రానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ కార్యదర్శి శంకర్ నాయక్ నాయకులు సైదులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా దేశ నాయక్ మాట్లాడుతూ రైతులు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని వర్షాలు వస్తే తెచ్చిన ధాన్యం అంతా కూడా తడిసిపోయి ఇబ్బంది పడే పరిస్థితి ఉంటది అని ఆరుగాలం పండించిన కష్ట ఫలితం కూడా రైతుకు దక్కదని వారు అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వర్షాకాలం ప్రారంభమవుతున్నది కావున పెట్టుబడికి లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధాన్యం డబ్బులు వెంటనే వారి అకౌంట్లో జమ చేయాలని అధికారులను కోరారు. పి ఏసిఎస్ చైర్మన్ నరసయ్య యాదవ్ని అడగగా రైతులకు ఇబ్బంది లేకుండా వెంటనే కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఎప్పటికప్పుడు వారి అకౌంట్లో వాళ్ళు అమ్మిన ధాన్యం క్వింటాలలో ఆన్లైన్లో కొడుతున్న ప్రభుత్వం నేరుగా వారి అకౌంట్లో జమ చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శంకర్ నాయక్, జిల్లా నాయకులు వర్ధన్ సైదులు రైతులు తదితరులు ఉన్నారు.

## నిర్ణీత గడువులో ధృవీకరణ పత్రాల జారీ: రాజు పాటిల్

**నారాయణఖేడ్, జూన్ 10:**




ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణ పత్రాలను నిర్ణీత గడువులో జారీ చేస్తున్నామని నారాయణఖేడ్ ఇంచార్జ్ తహసీల్దార్ రాజు పాటిల్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రెవెన్యూ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలు దరఖాస్తులతో పాటు అవసరమైన పత్రాలు, పూర్తి వివరాలు సమర్పిస్తే సేవలను త్వరితగతిన అందించగలమని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు రెవెన్యూ శాఖ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఇటీవల చార్జీలలో మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో ప్రజలు పూర్తి వివరాలను సంబంధిత కార్యాలయాల్లో తెలుసుకుని అవసరమైన పత్రాలతో రావాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రెవెన్యూ సేవలను అందించేందుకు శాఖ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని రాజు పాటిల్ తెలిపారు

## మునగాల మోడల్ స్కూల్ నూతన ప్రిన్సిపాల్‌గా శ్రీ కె. వీరబాబు బాధ్యతల స్వీకరణ

**మునగాల జూన్ 11 (మీడియా టుడే)-:**



స్థానిక మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల నూతన ఎఫ్.ఎ.సి (ఫౌజ) ప్రిన్సిపాల్‌గా శ్రీ కె. వీరబాబు (గ్రా+టు మ్యాథ్స్) బాధ్యతలు స్వీకరించారు. గౌరవ అడిషనల్ డైరెక్టర్ (మోడల్ స్కూల్స్) వారి ఉత్తర్వుల ప్రకారం ఆయన ఈ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ... పాఠశాల క్రమశిక్షణకు, నాణ్యమైన విద్యాబోధనకు మరియు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సిబ్బంది మరియు తల్లిదండ్రుల సహకారంతో మునగాల మోడల్ స్కూల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల ప్రచారం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 11 :**



ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర ఆర్మూర్ నందు 2026 - 2027 విద్యా సంవత్సరంనకు అడ్మిషన్ల కొరకై అంకాపూర్ గ్రామం నందు పదవ తరగతి పాసైన విద్యార్థులను కళాశాలలో చేరాలని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఉంటారని, అదేవిధంగా ఉచిత హాస్టల్ వసతి, ఉచిత పాఠ్యపుస్తకాలు, డిజిటల్ తరగతులు స్కాలర్షిప్ సౌకర్యం ఉంటాయని అన్నారు. ఈ అవకాశాన్ని పదవ తరగతి పాసైన విద్యార్థులు వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కే, సుభాష్ తెలిపారు. అదేవిధంగా కళాశాల అధ్యాపకులు చంద్రశేఖర్, నరేష్, గంగాధర్, చంద్రమోహన్, ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థిని ప్రతిభ

**470 మార్కులకు 469 - మార్కులు సాధించిన విమల.**

**కోదాడ, జూన్ 11 (మీడియా టుడే)-:**
గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజీ కి చెందిన ఎస్. విమల ఎం పీ సీ విభాగంలో 470 మార్కులకు గాను 469 మార్కులు. సాధించి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల లో జరిగిన కార్యక్రమంలో విమలను టీపీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి లు అభినందించారు. ఎన్ ఆర్ ఆర్ఎస్ కాలేజీ విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలను సాధించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాలేజ్ అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ గంధం వెంకటరమణ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, పలువురు లెక్చరర్లు పాల్గొన్నారు

## జీవన్ రెడ్డికి దళిత మంత్రులు అంటే చిన్న చూపు

**గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొప్పుల ఈశ్వరు ను విమర్శించారు**

**ఇప్పుడు అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ను విమర్శిస్తున్నారు..**

**ప్రజలు అన్నీ గమనిస్తున్నారు..**

**గత సంవత్సరం కన్నా ఎక్కువగా వరి పండింది.**

**కేంద్ర ప్రభుత్వం లారీలకు జిపిఎస్ విధానం ప్రవేశ పెట్టడం వలన ఆలస్యమైంది..**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య..**

**జగిత్యాల మీడియా టుడే- జూన్ 11**




జగిత్యాల పట్టణంలోని మోతే పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మాజీ మంత్రులు జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ వరి ధాన్యం కొనుగోలులో కుంభకోణం జరిగిందని అది 107 నుంచి 110 కోట్ల స్కామని అంటున్నారు..గతంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కొప్పుల ఈశ్వర్ కమిషన్ ఏజెంట్ గా , అవినీతికి పాల్పడుతున్నాడని అన్నారు..ఇప్పుడు అదే జీవన్ రెడ్డి మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అవినీతికి పాల్పడుతున్నాడని అంటున్నారు..వరి ధాన్యం లో 107 కోట్ల కుంభకోణం జరిగిందని అందుకు మంత్రి లక్ష్మణ్ కుమార్ బాధ్యుడు అంటున్నారు..గతంలో కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉండగా ఆయన అవినీతికి పాల్పడ్డారని అన్నారు..ఇప్పుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అవినీతికి పాల్పడ్డారని అంటున్నారు..మీరు దళిత మంత్రులను లక్ష్యంగా చేసుకున్నారని అర్థమవుతుంది..గత సంవత్సరం కన్నా వరి ఈసారి ఎక్కువగా పండింది..కేంద్ర ప్రభుత్వం లారీలకు జిపిఎస్ విధానం అమలు చేయడం వలన దానిని ఉపసంహరించేందుకు జరిగిన కాలయాపన వలన వరి కొనుగోలు కొంత ఆలస్యం అయింది.. అని అన్నారు

## రాష్ట్ర ప్రభుత్వ యాప్‌తోనే రైతుల అవస్థలు

### -కేంద్రం ఎరువులు ఇవ్వడానికి సిద్ధం

### దినేష్ పటేల్ కులాచారి

**నిజామాబాదు జూన్11 (మీడియా టుడే ప్రతినిధి):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ఎరువుల బుకింగ్ యాప్ వల్ల రైతులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఈరోజు ఇందూర్ జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఈ యూరియా బుకింగ్ యాప్ కేవలం ఈ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైనది. దీనితో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత అడిగితే అంత యూరియాను అందించడానికి, ఎరువుల కొరత లేకుండా చూడటానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉంది. కానీ, పంపిణీ వ్యవస్థలోని లోపాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత విధానంలో యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకునేందుకు 'మండలాన్ని' ప్రామాణికంగా తీసుకోవడం క్షేత్రస్థాయిలో పెద్ద సమస్యగా మారింది. పంపిణీ కేంద్రాలు గ్రామాలకు దూరంగా ఉంటున్నాయి. దీనివల్ల బుక్ చేసుకున్న బస్తాలను తమ గ్రామాలకు తీసుకువెళ్లడానికి రైతులు అదనపు రవాణా ఖర్చులు భరిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. జిల్లాలో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. కానీ, ఒక ఎకరానికి ఎన్ని బస్తాల యూరియాను కేటాయిస్తారనే అంశంపై ప్రభుత్వ స్థాయి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక స్పష్టత లేదు. ఇది రైతాంగంలో గందరగోళానికి దారితీస్తోంది. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి యాప్‌లో ఉన్న సాంకేతిక ఇబ్బందులను గుర్తించి, 'మండలం' యూనిట్‌కు బదులుగా 'రెవెన్యూ విలేజ్ బేస్' చేసుకుని స్థానికంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎకరానికి యూరియా కేటాయింపులపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, రైతుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచెట్టి గంగాధర్, గద్దె భూమన్న, ప్రమోద్ కుమార్, నక్క రాజేశ్వర్, అనంత్ రెడ్డి, నూతల శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, కర్క గంగారెడ్డి , విజయ్ కృష్ణ, బొబ్బిలి వేణు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్లోఅంతర్జాతీయ 12వ యోగ దినోత్సవం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** అంతర్జాతీయ 12వ యోగ దినోత్సవ సందర్భంగా ఐ డి ఓ సి లోని అన్ని కార్యాలయాల సిబ్బంది అందరూ కూడా సాయంత్రం 4.00 గంటల నుండి 5.00 గంటల వరకు యోగ క్లాసులలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. రామమూర్తి , కలెక్టరేటివ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కారుమంచి శ్రీనివాసరావు హాజరైనారు మరియు యోగ శిక్షకులు ఎస్.కె. బహదరలి మరియు వి. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఐ డి ఓ సి లోని సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు

# నిందితుడికి ఉరిశిక్ష వేయాలి

## 58 వ డివిజన్ ప్రజల డిమాండ్



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలని, బాధితురాలి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షం ఆధ్వర్యాన ఖమ్మం నగరం 58 డివిజన్ నందు నిరసన ర్యాలీ బిసి కాలనీ నుండి రాపర్తి నగర్ బైపాస్ రోడ్డు వరకు కొనసాగిన ఈ ర్యాలీలో అన్ని రాజకీయ పక్షాలు,ప్రజా సంఘాలకు చెందిన వందలాది మంది 58 వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు. 12 ఏళ్ల బాలికపై అత్యాచారానికి ఒడిగట్టి చంపాలని కుట్ర చేసిన దుర్మార్గుడు గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలని,బాలిక కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, సి సి ఐ మహిళా నాయకులు పోటు కళావతి, తాటి నిర్మల, బోడ వీరన్న, సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పాశం గోపాల్ రావు, సుంకుపల్లి కృష్ణారెడ్డి, తోకల రవి కుమార్, సురేష్, లక్ష్మీ కుమారి, నువ్వుల శ్రీదేవి,సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, తాళ్లూరి సోమయ్య, నాంపల్లి శంకరయ్య, ఆకుతోట ఉపేందర్, కన్నెగంటి రామాచారి, పాలడుగు నాగేశ్వరావు, బిజెపి నాయకులు మేకల నాగేందర్, దాసరి మధు, కన్నెగంటి కృష్ణ చారి, మండడపు శ్రీనివాసరావు, సింహారెడ్డి మరియు డివిజన్ మహిళలు మరియు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 11 :** ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో కెనాల్ కట్ట సమీపంలోని ఓ ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి చెందింది. పూర్తి వివరాల్లోకి వెళితే కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుంచెపు ఎల్లమ్మ 37 సం: ఇంట్లో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురైంది. బుధవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో నీళ్లు తాగేందుకు లేచి వంటగది వైపు వెళ్లింది. ఆ సమయంలో అక్కడ ఉన్న ఇనుప తలుపుపై తెగివున్న విద్యుత్ తీగ పడిఉండటాన్ని గమనించకుండా తలుపును తాకడంతో ఆమెకు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. వెంటనే కాలనీవాసులు ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గురువారం చికిత్స పొందుతూ ఉదయం ఎల్లమ్మ మృతి చెందింది. మృతురాలి కుమార్తె ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు

# ఎరువులు ,విత్తనాల దుకాణాల్లో విస్తృత తనిఖీలు



**మంథని, జూన్ 11(మీడియా టుడే):** మంథని మండల పరిధిలోని పలు ఎరువులు, విత్తన దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి నవ్య గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్స్ ను, విత్తనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రైతులకు కావలసిన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచాలని షాప్ యజమానులకు సూచించారు. అలాగే విత్తనాలను, ఎరువులను అధిక ధరలకు విక్రయించిన పాత ఎరువులను పెరిగిన ధరలకు విక్రయించిన, నాణ్యతలేని విత్తనాలను అమ్మిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# శ్రమశక్తి అవార్డుకు నాదెళ్ల బాలకృష్ణ అర్హులు

**విద్యుత్ కార్మికులు పేద ప్రజలకు, రైతులకు సేవ చేయాలి**

**ఈ అవార్డు హుజూర్ నగర్ డివిజనకే గర్వకారణం**

**సూర్యాపేట జిల్లా ఎస్ఈ ఏ శ్రీనివాసులు, హుజుర్ నగర్ డివిజన్ డిఈ ఎన్ వెంకటకృష్ణయ్య.**



**కోదాడ, జూన్ 11 తేదీన (మీడియా టుడే)** ఉద్యోగాన్ని ఎవరైతే సేవగా భావించి ప్రజలకు సేవ చేస్తారో వారికి ఎప్పుడైనా గుర్తింపు ఉంటది అనడానికి నిదర్శనం ఈ శ్రమశక్తి అవార్డు అని సూర్యాపేట జిల్లా ఎస్ఈ ఏ శ్రీనివాసులు , హుజుర్ నగర్ డివిజన్ డిఈ ఎన్ వెంకటకృష్ణయ్య లు అన్నారు. స్థానిక గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో హుజూర్ నగర్ డివిజన్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో శ్రమశక్తి అవార్డు గ్రహీత నాదెళ్ల బాలకృష్ణ కి ఆత్మీయ అభినందన సభను గురువారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని సన్మాన గ్రహీత నాదెళ్ల బాలకృష్ణను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణ ఉద్యోగరీత్య పేద మధ్య తరగతి ప్రజలకు ఇబ్బంది లేకుండా వారి సమస్యలను ఉద్యోగరీత్యా తీర్చుకుంటూ సమాజంలో ఎంతో కొంత సేవ చేయాలనే సంకల్పంతో సత్యమేవ జయతే సేవాసమితిని ఏర్పాటుచేసి ఎంతోమందికి ఆసరాగా నిలిచారని గుర్తు చేశారు. విద్యుత్ కార్మికులకు ఏదైనా సమస్య వచ్చిందంటే అండగా ఉంటూ వారికి ధైర్యాన్ని చెప్పుకుంటూ ఎంతోమందికి బాసటగా నిలిచారని గుర్తు చేశారు. విద్యుత్ కార్మికులు నాదెళ్ల బాలకృష్ణ కు ఈ అవార్డు రావడం హుజూర్ నగర్ డివిజనకే గర్వకారణమని అన్నారు. విద్యుత్ శాఖలో రైతులకు, పేద ప్రజల పక్షాన నిరంతరం శ్రమ చేస్తున్న నాదెళ్ల బాలకృష్ణకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మేడే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత శ్రమశక్తి అవార్డు ఇవ్వడం ఎంతో ఆనందించదగిన విషయమని అన్నారు. ప్రతి విద్యుత్ కార్మికులు బాలకృష్ణ లాగా ప్రజలకు విద్యుత్ సమస్యను తొందరగా తీర్చి విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కంపెనీ కార్య నిర్వాహక అధ్యక్షులు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నేతగాని వెంకాన, జిల్లా కార్యదర్శి పి యాదగిరినాయుడు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల సత్యనారాయణ,ఇతర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, ప్రముక వైద్యులు జాస్తి సుబ్బారావు, ఏ రామారావు, విద్యా వేత్తలు జానకిరామయ్య, హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కుతుంబాక భాస్కర్, వీరేపల్లి మధుసూదనరావు, విద్యుత్ కార్మికులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు రూ.587 కోట్లు మంజూరు

**- చారిత్రాత్మక నిర్ణయం-ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కృషికి బడంపల్లి నరేష్ విప్లవ వందనాలు**



**పరిగి మీడియా టుడే జూన్ 11:-** దశాబ్దాలుగా పరిగి నియోజకవర్గ రైతాంగం ఎదురుచూస్తున్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కలను సాకారం చేసే దిశగా భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.587 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని బడంపల్లి నరేష్ పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరులో కీలక పాత్ర పోషించిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి గారికి ఆయన తరఫున విప్లవ వందనాలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అత్యంత కీలకమైన చిట్టచివరి ప్రాజెక్టుగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిలుస్తుందని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు తన పట్టుదల, నిరంతర కృషితో నిధులు సాధించి చూపించారని కొనియాడారు.మాట ఇస్తే తప్పని నాయకుడిగా పేరుగాంచిన రామ్మోహన్ రెడ్డి గారు, ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈ ప్రాజెక్టు సాధనలో విజయం సాధించారని పేర్కొన్నారు. ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, రిజర్వాయర్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు.లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తయితే పరిగి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి లభిస్తుందని నరేష్ అభిప్రాయపడ్డారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారికి మరోసారి అభినందనలు తెలిపారు.

# జేఏసీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు



**షాద్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి జూన్ 11** సిద్ధాపూర్‌కు ఎటువంటి డంపింగ్ యార్డ్ రాబోదని స్థానిక ఎమ్మెల్యే నిన్న ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. ఈ ప్రకటనతో ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విజయం ఊరికే రాలేదు. దీని వెనుక జేఏసీ నాయకుల అలుపెరుగని పోరాటం, నిరంతర శ్రమ దాగి ఉన్నాయి.ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వెలువడిన మొదటి రోజు నుంచే జేఏసీ నాయకులు అప్రమత్తమయ్యారు. కాళ్లకు చక్రాలు కట్టుకుని తిరిగినట్టుగా.. రాత్రింబవళ్లు శ్రమించారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లోని ప్రతి గ్రామ గ్రామానికి వెళ్లారు. మాకు పదవులు అవసరం లేదు..రాజకీయాలు అవసరం లేదు..ఈ డంపింగ్ యార్డ్ మన ప్రాంతానికి రాకుంటే చాలు అని అక్కడి ముఖ్య నాయకులను, ప్రజలను కలుస్తూ డంపింగ్ యార్డ్ వల్ల కలిగే నష్టాలను వివరించి, అందరి మద్దతును కూడగట్టారు. సమస్య తీవ్రతను, ప్రజా వ్యతిరేకతను సిద్ధాపూర్ వీధుల నుంచి నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు చేర్చడంలో జేఏసీ నాయకులు వంద శాతం విజయం సాధించారు. ఒక స్థానిక సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లగలిగారంటే, ఈ పోరాటం వెనుక వారు ఎంతగా కష్టపడ్డారో, ఎంతటి నిబద్ధతతో పనిచేశారో స్పష్టంగా అర్థమవుతుంది. సిద్ధాపూర్ భవిష్యత్తును, పర్యావరణాన్ని కాపాడటానికి నిస్వార్థంగా పోరాడిన జేఏసీ నాయకులకు ప్రజలు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# మోడల్ స్కూల్ నూతన ప్రిన్సిపాల్ గా వీరబాబు



**నడిగూడెం, జూన్ 11(మీడియా టుడే);-** మునగాల మండల తెలంగాణ మోడల్ స్కూల్ /జూనియర్ కళాశాల నూతన ఎఫ్.ఎ.సి ప్రిన్సిపాల్‌గా నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన కె. వీరబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు ఆయన ఈ బాధ్యతలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల క్రమశిక్షణకు, నాణ్యమైన విద్యాబోధనకు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సిబ్బంది, తల్లిదండ్రుల సహకారంతో మునగాల మోడల్ స్కూల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

# మిర్చి కొనుగోళ్లను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ బండారు



**మీడియా టుడే మధిర:** మదిరవ్యవసాయ మార్కెట్ రెగ్యులర్ యాడ్ గా కొనసాగే అందుకు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క హామీ ఇచ్చి ఉన్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు స్పష్టం చేశారు. గురువారం యార్డు నందు మిర్చి కొనుగోలు ప్రారంభించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ యార్డ్లో రైతులు పండించిన పంట నిరంతరం క్రయవిక్రయాలు జరుగుతాయని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. మొదట రోజు కొనుగోలు అత్యధికంగా 18 బస్తాలు అండ్ ట్రేడర్ కృష్ణ అనే ట్రేడర్ 22 వేలకు రేట్లు దక్కించుకున్నారని,జిల్లాలోని మదిర మార్కెట్ యాడ్ నందు అత్యధిక ధర రూ. 22,000 జెండా పాట పలికిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మదిర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, టౌన్అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ణాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, కోల్డ్ స్టోరేజ్ యాజమానులు మండడపు రామకృష్ణ, కళ్యాణపు పుల్లారావు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం మరియు ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు

# గాంధీ నగర్ లో హెల్ప్ టు ఫౌండేషన్ లక్ష్మి అమ్మ సేవలు



**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే జూన్ 11** గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలోహెల్ప్ టు ఫౌండేషన్ లక్ష్మి అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ లు సంయుక్తంగా గాంధీనగర్ గ్రామాన్ని దత్తత తీసుకొని గత నెల రోజులుగా గ్రామంలోని నిరుపేదలకు బియ్యం నిత్యావసర సరుకులు అందిస్తున్నారుగురువారం రోజున నిరుపేదలైన రెండు కుటుంబాలకు.సెగ్గం విజయలక్ష్మి పూరెళ్ల అమృతమ్మ కుటుంబాలకు ఒక్కొక్కరికి 5వేల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా గాంధీనగర్ సర్పంచ్ ఇంజపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నిస్వార్థశీగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా సెవ చేస్తున్న రెండు సంస్థల ప్రతినిధులను అభినందించారు.అలాగే ఇంకా ఎవరైనా దాతలుగాని సి ఎస్ ఆర్ ఫూడ్స్ అందించే సంస్థలు గాని ముందుకు వచ్చి లక్ష్మి అమ్మ ఫౌండేషన్ సంస్థలకు అర్థక సహాయం అందించి వీరి సేవలు ఇంకా విస్తృతపరిచేవిదంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ డాక్టర్ ఇంజపల్లి శ్రీనివాస్ తో పాటు మాజీసింగిల్ విండో డైరెక్టర్ సెగ్గం శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు గ్రామప్రజలు హాజరయ్యారు

# తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి గాయాలు



**తొర్రూరు, జూన్ 11(మీడియా టుడే)** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మార్క కొమురయ్య గౌడ్ (66) అనే గీత కార్మికుడు రోజు మాదిరిగానే తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన గీత కార్మికుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అమ్మాపురం గౌడ సంఘం సర్పంచ్ మార్క శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉద్యోగావకాశం

**ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం**

**జూన్ 12 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**స్థానిక అర్హులైన అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ మాలోత్ చరణ్ సింగ్**



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్11, మీడియా టుడే.**
ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా ఖానాపూర్ మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు మరియు ఆయాల నియామక ప్రక్రియ ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) మాలోత్ చరణ్ సింగ్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి, వరంగల్ ఆదేశాల మేరకు ఈ నియామకాలకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన వెల్లడించారు.ప్రీ-ప్రైమరీ విద్యను మరింత బలోపేతం చేయడం, చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 12వ తేదీ నుంచి 19వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10o2) లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అలాగే ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్, నర్సరీ టీచర్ ఎడ్యుకేషన్, డీపీఎస్‌ఈ, డి.ఎల్.ఎడ్ (నర్సరీ) వంటి ప్రత్యేక శిక్షణా కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.దరఖాస్తుదారులు విద్యార్హతల ధ్రువపత్రాలు, జనన తేదీ లేదా వయస్సు నిర్ధారణ పత్రం, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (అవసరమైతే), నివాస ధ్రువీకరణ పత్రం తదితర సంబంధిత ధ్రువపత్రాల ప్రతులను జతచేసి నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు.ఖానాపూర్ మండల పరిధిలోని మంగళ వారిపేట, మనుబోతులగడ్డ, ఖానాపురం, అశోకనగర్ ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. స్థానికంగా అర్హత కలిగిన మహిళలు, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు నాణ్యమైన ప్రీ-ప్రైమరీ విద్య అందించడంలో ఈ నియామకాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరగడానికి దోహదపడతాయని ఎంఈఓ మాలోత్ చరణ్ సింగ్ పేర్కొన్నారు.అభ్యర్థులు పూర్తి వివరాల కోసం ఖానాపూర్ మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

## ప్రజాసేవతో పాటు దైవసేవలోనూ ముందంజలో వై. రవీందర్ యాదవ్

**అక్కివేనిగూడ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత**

**షాద్‌నగర్ మీడియాటుడే ప్రతినిధి**



కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని అక్కివేనిగూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ రూ.30,116 నగదు విరాళాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి సూచనలు, ఆశీస్సులతో దేవాలయ నిర్మాణ కార్యక్రమానికి తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలు మరియు ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాలయం భక్తులకు ఒక పవిత్ర క్షేత్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ విరాళం అందజేసినందుకు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గంలో మీడియా కమిటీ కార్యదర్శిగా దన్నారపు రాజలింగం నియామకం



**కామారెడ్డి,జూన్ 11.**
కామారెడ్డి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు దన్నారపు రాజలింగం కు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడైన అమరవాది లక్ష్మీనారాయణ వారి ఆదేశంతో ఉపాధ్యక్షుడు అయినా కైలాస శ్రీనివాసరావు గుప్తా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం 2026-2028 సంవత్సరముల పదవీ కాలానికి దన్నారపు రాజలింగం కు నియామక పత్రం అందజేశారు. రాజలింగం మాట్లాడుతూ తనకు మీడియా కమిటీ కార్యదర్శిగా నియమించినందుకు అధ్యక్షుడైన అమరవాది లక్ష్మీనారాయణకు అలాగే దీనికి సహకరించిన కైలాస్ శ్రీనివాసరావు గుప్తాకు, శనిశెట్టి శెట్టి గౌరిశంకర్కు, అతిమాముల రమేష్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగిలిపల్లి భూమేష్, ఉప్పల హరిధర్, రాజేందర్, శనిశెట్టి శ్రీనివాస్, కస్తూరి నరహరి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## ఆహ్లాదం ఆరోగ్యం కోసమే పార్కులు

**జన చైతన్య కాలనీలో పార్కుల ప్రారంభం**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**షాద్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి , జూన్ 11,**
ఆహ్లాదం ఆరోగ్యం కోసమే పార్కుల ఏర్పాటని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గురువారం జన చైతన్య కాలనీ పార్కు, సిరిమల్లె కాలనీ పార్క్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని వార్డు నెంబర్ 120, 113, సర్కిల్-19, నూతనంగా అభివృద్ధి చేసిన జన చైతన్య కాలనీ పార్క్ నెంబర్ 66, సిరిమల్లె కాలనీ పార్కును ప్రారంభించడం జరిగింది న్నారు అన్నారు. సుమారు రూ,, 29,91 లక్షలు, రూ,, 22.34 లక్షల అంచనా వ్యయంతో స్థానిక ప్రజల ఆహ్లాదం ఆరోగ్యం కొరకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన మోడల్ కళాశాల విద్యార్థులు





**రాయికల్-మీడియా టుడే-జూన్ 11:**
రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ కళాశాల విద్యార్థులు గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలో అద్భుత ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య తెలిపారు. ఎంపిసి మొదటి సంవత్సరంలో మామిడాల వైభవి 468 మార్కులతో రాష్ట్ర స్దాయిలో రెండవ స్థానం సాధించినట్లు.... బైపిసీ మొదటి సంవత్సరంలో 426 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సర్పంచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఎంఈఓ సుంకోజు భాస్కర్



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 11**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం రోజు మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహించు నిర్వాహకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారి సుంకోజు భాస్కర్. ఈనెల 15 నుండి వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభించు చున్నందున విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యత పరిశుభ్రత తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు చేశారు. మధ్యాహ్న భోజన విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని మధ్యాహ్న భోజనం మేను ప్రకారం విద్యార్థులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చే సూచనలను పాటిస్తూ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందజేయాలని ఆయన తెలిపారు. అలాగే వంట వండే పాత్రలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాణ్యమైన నాణ్యత గల ఆహార పదార్థాలను వినియోగించాలని అదేవిధంగా బియ్యం నాణ్యతగా ఉండేటట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అదేవిధంగా మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏజెన్సీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా డీఏపీ

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల జూన్ 11(మీడియా టుడే):**
చేవెళ్ల మండల రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని చేవెళ్ల సహకార సంఘం సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి తెలిపారు. సహకార సంఘం గోదాంలో యూరియా, డీఏపీ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యూరియా అవసరమున్న రైతులు తప్పనిసరిగా డీఏపీ ఫార్మ్ వర్క్ ఫర్టిలైజర్ సెల్ యాప్ ద్వారా నమోదు చేసుకుని ఎరువులు పొందాలని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల సరఫరా చేపడుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు జంగన్నోళ్ల అశోక్, సొసైటీ సిబ్బంది వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రింట్ మీడియా ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గశీ ఎన్నిక



**నిజామాబాదు జూన్11 (మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్ ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జెట్టి గోవిందరాజు సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... నూతన కార్యవర్గం రాబోయే రెండు సంవత్సరాల పాటు అసోసియేషన్ బాధ్యతలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఎన్నికైన నూతన కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు.ఎన్నికైన నూతన కార్యవర్గం అధ్యక్షుడుగా ఆంధ్రజ్యోతి ఎల్.రతన్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు గాజెట్టి గోవిందరాజు, కార్యదర్శిగా వి6 వెలుగుభాను తేజ , ఉపాధ్యక్షుడుగా సాక్షి రాజ్ కుమార్ , కోశాధికారిగా ఎన్. శ్రీనివాస్ కుమార్ నమస్తే తెలంగాణ, ముఖ్య సలహాదారుగామల్లెపూల నరసింహ చారి, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, బాలరాజ్ లు నియమితులయ్యారు .

## ఖమ్మం జిల్లా: చింతకాని మండలం,అనంతసాగర్ గ్రామంలో పాగి మారతమ్మ సంతాప సభ



ప్రఖ్యాత కళాకారుడు పాగి వెంకన్న తల్లి పాగి మారతమ్మ సంతాప సభ గురువారం చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సభకు గాయకుడు పమ్మి రవి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, గాయకుడు యశ్పాల్, జర్నలిస్టు నేత చిర్ర రవి, తెలంగాణ శ్రీను, న్యాయవాదులు దేవిరెడ్డి విజయ్, నరేందర్, వీబీచారి, సంపత్, తెలంగాణ ఉద్యమకారిణి కోలా కరుణతో పాటు కళాకారులు పమ్మి రవి, రాయబారపు అర్జున్‌రావు, వెంగళ సుధాకుమారి, పెదపాక విజయ్, భద్ర, జాను, కోటి, గురవయ్య, ముత్యం, సతీష్, నరసింహారావు, జాగేటి, ఎన్‌వీ, రాంబాబు, రాజ్, ముత్తయ్య, శ్రీకాంత్, వెంకటరత్నం, హుస్సేన్, లక్ష్మణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.సభలో పలువురు కళాకారులు పాగి మారతమ్మను స్మరించుకుంటూ భావోద్వేగభరితమైన పాటలు ఆలపించారు. ఆమె జీవితం, కుటుంబానికి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ మద్దతు తెలియజేశారు.

## బహిరంగ చర్చకి మేము సిద్ధం మీరు సిద్ధమా

**పద్మావతికి బీఆర్ఎస్ ఓపెన్ ఛాలెంజ్**

**రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు సిద్ధమా**



**కోదాడ, జూన్ 11 (మీడియా టుడే)-:**
మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పెట్టిన ప్రెస్ మీట్ కు ఉలిక్కిపడి కాంగ్రెస్ లోని చోటామోటా నాయకులు అవాకులు చవాకులు పేల్చుతూ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం చాలా ఆశ్చర్యకరంగా ఉందని తెలిపారు..మేము మాట్లాడిన మాటల్లో ఏవైనా అబద్దాలు ఉంటే నిరూపించాలని బహిరంగ చర్చకు ఎక్కడైనా బి ఆర్ఎస్ పార్టీ తరఫున సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరారు.. మున్సిపాలిటీలో జరిగిన అవినీతి అంతా సామాజిక మాధ్యమాల్లో వార్తాపత్రికల్లో టీవీలో వచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ పై వచ్చిన ఆరోపణలు నిజం కాదా.. ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టిన నాయకులు గతంలో ఏ పార్టీలలో పనిచేశారు అని ఎద్దేవా చేశారు.. మున్సిపాలిటీ కార్మికులను ఎవరెవరు డ్రైవర్లగా ఇండ్ల లలో పని చేయించుకుంటున్నారు ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని అన్నారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఎమ్మెల్యే పద్మావతికి ధైర్యం ఉంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పాల్గొనాలని అప్పుడు ప్రజలే సరైన తీర్పు ఈస్తారని తమ నాయకుడు మల్లయ్య యాదవును కచ్చితంగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు

# విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

**రాయికల్-మీడియా టుడే-జూన్ 11:**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన పల్లపు శేఖర్(37) చేపలు పట్టడానికి వాగుకి వెళ్లి అక్కడ కరెంటు తీగతో చేపలు పట్టేందుకు స్టార్టర్ డబ్బాలోని ఫీజుకు కరెంటు వైర్ ను అమర్చి దానితో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఏఎస్సై సైఫుద్దీన్ తెలిపారు. మృతుని భార్య పల్లపు ఉమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**రాయికల్ పట్టణంలో....**
పట్టణంలోని భీమన్నవాడకు చెందిన చిక్యాల రాజం(40) బంధువుల అంత్యక్రియలకు హాజరై... బందువులతో అక్కడ మద్యం తాగారు. అనంతరం రాజద స్నానం చేయుటకు ఇంద్రానగర్ శివారులోని వ్యవసాయ బావి వద్దకు వెళ్ళి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఊపిరడక చనిపోయినాడు అని పోలీసులు తెలిపారు. మృతుని భార్య చిక్కల చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సైఫుద్దీన్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో మీ చిన్నారులను చేర్పించి బంగారు భవిష్యత్తుకు పునాది వేయండి

**బడిబాట కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి : సుంకోజు భాస్కర్**




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 11**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు, శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు మండల విద్యాశాఖాధికారి సంకోజు భాస్కర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చుపించి వారి బంగారు భవిష్యత్తు బాట వేయాలని ఇంటింటి బడిబాట కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి అన్ని అర్హతలు కలిగిన ఉపాధ్యాయ బృందం అందుబాటులో ఉండి విద్యార్థిని విద్యార్థులకు విద్యను అందించి విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ గ్రామ ప్రముఖులు చంద్రమౌళి, రేగు శ్రీనివాస్, వార్డు మెంబర్ పల్లెర్ల లక్ష్మయ్య, ఉపాధ్యాయులు పోలేపాక నాగేందర్, ముక్కామల మల్లేశం, చంద్రకళ, గులాం జిలాని, శారద, పరాంకుశం కిరణ్, అంగన్వాడీ టీచర్ పల్లెర్ల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాలలో బడిబాట



**రాయికల్-మీడియా టుడే-జూన్ 11:**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డిలు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరిపై ఉందని, గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఉపాధ్యాయులు వేల్పుల స్వామి, గాజేంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత, రాజం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన మోడల్ కళాశాల విద్యార్థులు




**రాయికల్-మీడియా టుడే-జూన్ 11:**
రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ కళాశాల విద్యార్థులు గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలో అద్భుత ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య తెలిపారు. ఎంపిసి మొదటి సంవత్సరంలో మామిడాల వైభవి 468 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించినట్లు.... బైపిసీ మొదటి సంవత్సరంలో 426 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సర్పంచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**ఎఐవైఎఫ్ డిమాండ్**



**సిద్దిపేట, జూన్ 11**
రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఉన్నత విద్య పూర్తిచేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, ప్రభుత్వ శాఖల్లో వేలాది ఖాళీలు కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శాఖల వారీగా మంజూరైన పోస్టులు, పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం వల్ల యువతకు ఉద్యోగ భద్రత దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఖాళీ పోస్టులన్నింటినీ శాశ్వత నియామకాల ద్వారా భర్తీ చేయడంతో పాటు, టీజీపీఎస్సీ ద్వారా వార్షిక నియామక క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్య సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంతయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బిచ్చాల శ్రీనివాస్, ఎండీ అయూబ్, దండుగుల రాజు, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే భవిష్యత్తు

**రెండేళ్లలో 25 వేల మంది రైతులను సేంద్రీయ సాగువైపు మళ్లిస్తాం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**హుజురాబాద్/జమ్మికుంట, జూన్ 11**
రసాయన ఎరువులతో పండించిన పంటలను వినియోగించడం అంటే డబ్బులు పెట్టి రోగాలను కొనుగోలు చేసినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రైతులు ఇకనైనా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో గురువారం నిర్వహించిన "ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం"లో పాల్గొన్న ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యాలకు అనుగుణంగా రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు ప్రజల్లో డిమాండ్ పెరుగుతోందని, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. దేశంలో ఎరువుల సబ్సిడీ కోసం ప్రతి ఏటా భారీగా నిధులు ఖర్చవుతున్నాయని, విదేశాల నుంచి ఎరువుల దిగుమతులపై లక్షల కోట్ల రూపాయలు వెచ్చించాల్సి




వస్తోందని అన్నారు. ఈ భారాన్ని తగ్గించడంతో పాటు రైతుల ఆరోగ్యం, భూమి పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని వివరించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు సేంద్రీయ సాగుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతి నిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమ్మకు నీరెత్తిన సర్కారా

**మైనర్‌పై దారుణం జరిగితేనూ స్పందన ఎక్కడ**

**మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

**హైదరాబాద్/సిద్దిపేట, జూన్ 11**
ఖమ్మం జిల్లాలో మైనర్ బాలికపై జరిగిన అత్యంత దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న వేళ, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బాధిత బాలిక ప్రస్తుతం తిరిగి సాధారణ జీవితాన్ని గడపలేని పరిస్థితిలో ఉండటం హృదయ విదారకమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మైనర్ బాలికపై ఇంతటి దారుణం జరిగితే ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిందిపోయి, నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం అత్యంత శోచనీయమని హరీష్ రావు పేర్కొన్నారు. చట్టాలు కఠినంగా ఉన్నాయని చెప్పుకునే పాలకులు, అమలులో మాత్రం ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. వీడియో సందేశం ద్వారా స్పందించిన ఆయన, మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా లేకపోతే సమాజానికి అది ప్రమాదకర సంకేతమని అన్నారు. ఇలాంటి దారుణ ఘటనలు పదేపదే చోటుచేసుకుంటున్నప్పటికీ, నేరస్తుల్లో చట్టం పట్ల భయం కనిపించడం లేదని విమర్శించారు. బాధిత బాలికకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ సంపూర్ణ అండగా ఉంటుందని హామీ ఇచ్చిన హరీష్ రావు, ఆమెకు మెరుగైన వైద్యం, న్యాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న మానసిక వేదనను ప్రభుత్వం అర్థం చేసుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఇలాంటి ఘోర ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి కేసులను వేగంగా విచారించాలని సూచించారు. మహి ళలు, చిన్నారులపై దారుణాలకు పాల్పడే నేరస్తులకు కఠిన శిక్షలు విధించినప్పుడే సమాజంలో భయం ఏర్పడి నేరాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. "ఒక చిన్నారి జీవితమే చీకటిలోకి నెట్టబడితే అది కేవలం ఒక కుటుంబానికి జరిగిన అన్యాయం కాదు, సమాజం మొత్తానికి జరిగిన అవమానం.




బాధితురాలి కన్నీళ్లకు విలువ లేకపోతే పాలనపై ప్రజల విశ్వాసం ఎలా నిలుస్తుంది?" అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులపై చట్ట ప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. "బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది.. మానవత్వాన్ని మరిచిన నేరస్తులకు చట్టం కఠినంగా బుద్ధి చెప్పాలి" అని హరీష్ రావు స్పష్టం చేశారు.

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే లక్ష్యం

**మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, జూన్ 11:**
ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని



వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరి స్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు.